# ఘనంగా నృసింహుని నిత్య కల్యాణం



8లో...

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 21, జనవరి 2023 16 పేజీలు









# నిరీక్షణకు.. తెర

**టీచర్ల బదిలీలు, పదోన్నతులకు గ్రీన్ సిగ్నల్**

**సీనియారిటీ వివరాలు సేకరిస్తున్న విద్యాశాఖ**

**సర్కార్ గైడ్‌లైన్స్‌పై టీచర్ల ఉత్కంఠ నేడో, రేపో వెలువడనున్న షెడ్యూల్**

**శాలిగౌరారం, ప్రభాతవార్త :** టీచర్ల బదిలీలు, పదోన్నతులకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఏడున్నర సంవత్సరాల తరువాత ప్రమోషన్లు, నాలుగున్నరేళ్ల తరువాత బదిలీలు చేసేందుకు ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేయడంతో టీచర్లు ఆశల పల్లకిలో తేలిపోతున్నారు. మరోవైపు విద్యాశాఖ సీనియారిటీ వివరాలను సేకరిస్తుంది. బదిలీలు, పదోన్నతులకు ప్రభుత్వం గైడ్‌లైన్స్‌పై టీచర్లు ఎంతో ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నారు. విద్యాశాఖ ఉన్నతాధికారులు నేడో, రేపో బదిలీలు, పదోన్నతులపై షెడ్యూలు ప్రకటించే అవకాశం ఉంది.

రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో విధివిధానాల రూపకల్పనలో విద్యాశాఖ ఉన్నతాధికారులు నిమగ్నమయ్యారు. బదిలీలు, పదోన ్నతులు ఎలా ఉండనున్నాయి? ఏఏ నిబంధనలు ఎవరికి వర్తించనున్నాయనే ఉత్కంఠ ఉపాధ్యాయ వర్గాల్లో నెలకొంది. పాత విధానంతోనే ప్రక్రియ కొనసాగనుందా? 317 జీవో అమలు కొత్త జిల్లాలకు క్యాడర్ స్ట్రెంత్ బదిలీల ప్రక్రియపై ఏమైనా ప్రభావం చూపుతుందా అనే

2లో...



2లో..

# సెల్‌ఫోన్‌లతో.. బిజీ బిజీ

**పెరిగిన సోషల్ మీడియా వినియోగం పిల్లలపై తీవ్ర ప్రభావం**

**నడిగూడెం, ప్రభాతవార్త :** ఆధునిక యుగంలో టెక్నాలజి ప్రాముఖ్యత రోజు రోజుకూ పెరుగుతుంది. అన్ని రంగాలలో టెక్నాలజీని ప్రవేశపెడుతుండడంతో అవగాహన పెంపొందించుకుని వినియోగించుకుంటున్నారు. టెక్నాలజి అభివృద్ధి చెందడం ఫలితంగా ప్రయోజనాలు కలుగుతున్నాయి. కొన్ని సందర్భాలలో సమస్యలు కూడా ఉత్పన్నం అవుతున్నాయి.

ప్రపంచ దేశాల్లో సాంకేతిక అభివృద్ధి శరవేగంగా జరుగుతుంది. పనులు సులువుగా త్వరితగతిన ఆధునిక టెక్నాలజితో పూర్తి చేసుకుంటున్నారు. అవగాహన ఉన్న వారు అవసరమున్న మేరకు ఉపయోగించు కుంటున్నారు. ఈ క్రమంలో సెల్‌ఫోన్‌ల వాడకం, సోషల్ మీడియా వినియోగం, నేటి యువతరం, పిల్లలపై ఎంతగానో ప్రభావం చూపుతుంది. రోజు వారీ పనులు చేస్తూనే వీటి వినియోగంపై దృష్టిసారిస్తున్నారు. రోజు రోజకు సామాజిక మాధ్యమాల వాడకం పిల్లల్లో అధికమైంది. రోజులో ఎక్కువ సేపు సెల్‌ఫోన్‌లతో బిజీబిజీగా గడుపుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. సెలవు వచ్చిందంటే మరింత ఎక్కువ సమయం

# ఫార్మా కంపెనీ వద్దే వద్దు

**పార్టీలకతీతంగా ఫార్మా కంపెనీని అడ్డుకుందాం**

**గ్రామసభలో కంపెనీ నిర్మాణానికి వ్యతిరేకంగా తీర్మానం**

**పచ్చని కోరల్లో ప్రశాంత జీవనం మీద కాలుష్యం కోరలు చాచబోతోంది**



2లో...

మునుగోడు, జనవరి 20 ప్రభాతవార్త

ఫార్మా పడగ విప్పుతోంది. పచ్చని కోనల్లో ప్రశాంత జీవనం మీద కాలుష్యం కోరలు



చాచబోతుంది. తమ జీవితాలు బాగు చేస్తామని చెప్పి కాలుష్యానికి బలి చేస్తారా అంటూ స్థానికులు భయాందోళనలు చెందుతున్నారు. ప్రజాభిప్రాయ సేకరణ కూడా జరపకుండా ఫార్మా నిర్మాణం కోసం సాగుతున్న వ్యవహారంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని కిష్టాపురం రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 356, 357/1లో సన్‌లైట్ యాక్టివ్ డ్రగ్ ఇంగ్రిడియెంట్స్ రసాయన కంపెనీ ఏర్పాటును

## సహకార సంఘాల బలోపేతమే కేసిఆర్ లక్ష్యం

: ఎమ్మెల్యే కూసుకుంట్ల

8లో...

# పెద్దగట్టు జాతర పనులను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

సూర్యాపేట, జనవరి 20, ప్రభాతవార్త:

ఫిబ్రవరి నెల 5వ తేదీ 9వ తేదీ వరకు జరగనున్న అతి ప్రతిష్టాత్మకమైన దురాజ్‌పల్లి పెద్దగట్టు జాతర ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ సంయుక్తంగా శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. పెద్దగట్టు జాతర ప్రాంగణమును పరిశీలించి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను తనిఖీ చేశారు. జాతరకు పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఏర్పాట్లు తగినట్లుగా చేయాలని పనులను వేగంగా పూర్తి చేయాలని

2లో..






# నిరీక్షణకు తెర

(మొదటి పేజీ తరువాయి..)

ఎస్‌జిటిలు డిఎస్సీలో సాధించిన మెరిట్, రోస్టర్ విధానాలను ప్రమోషన్లకు ప్రామాణికంగా తీసుకుంటారు. యాజమాన్యాలు(ప్రభుత్వ, స్థానిక సంస్థల) వారీగా ప్రక్రియ కొనసాగనుంది. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి ఆయా రిజర్వేషన్లను అనుగుణంగా 15.7 శాతం జిల్లాలో భర్తీ అయ్యేలా చూస్తారు. ప్రమోషన్ల భర్తీలో మంజూరు చేసిన ఉద్యోగాల్లో 70 శాతం ప్రమోషన్లతో మరో 30 శాతం నియామకాల ద్వారా చేపట్టనున్నారు. బదిలీ విషయానికి వస్తే ప్రస్తుతం పనిచేస్తున్న చోట 8 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారికి వర్తింపజేస్తారు. పోస్టులు కేటాయించే క్రమంలో సీనియారిటీకి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు సమాచారం. ప్రధానోపాధ్యాయులకు మాత్రం ఐదేళ్లు ఒకే దగ్గర విధులు నిర్వర్తించిన వారికి బదిలీ వర్తించనుంది. ప్రస్తుతం టీచర్ల చర్చంతా 317 జీవో చుట్టే సాగుతుంది. గతంలో ఉన్నట్లే విధి విధానాలు ఉంటాయా? ఇటీవల చేపట్టిన క్యాడర్ స్ట్రెంత్ బదిలీల్లో స్థాన చలనం జరిగిన వారిపై ప్రభావం ఉండనుందా? అనే సందేహాలు ఉపాధ్యాయ వర్గాల్లో జోరుగా సాగుతున్నాయి. తాజాగా చేపట్టనున్న బదిలీలో భాగంగా సీనియారిటీ విషయంలో పలువురు ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తుంది. తమకు నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయ సంఘాలతో పలువురు విజ్ఞప్తులు చేయనున్నట్లు సమాచారం. నల్లగొండ జిల్లాలో మొత్తం 5605 పోస్టులకు గాను జిహెచ్‌ఎం 101, స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 304, ఎస్‌జిటి 319 పోస్టులు ఖాళీ ఉన్నట్లు సమాచారం. భాషా పండితుల పోస్టుల అప్‌గ్రేడ్, ప్రమోషన్ల అంశం కోర్టులో ఉండడంతో ప్రభుత్వం ఏ విధంగా ముందుకు వెళ్తుందోనని వారు ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు.

**ఐక్య పోరాటాలతోనే బదిలీలు, పదోన్నతులు: పి. వెంకటేశం, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి**



గత కొన్నేళ్లుగా టీచర్ల బదిలీలు, పదోన్నతులపై ఎన్నో పోరాటాలు చేశాం. విద్యారంగంలో సమూల మార్పులు తెచ్చేందుకు ఎన్నో ఉద్యమాలు నిర్వహించాం. రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు బదిలీలు, పదోన్నతులు చేపట్టేందుకు ముందుకు వచ్చింది. పారదర్శకంగా ప్రక్రియ కొనసాగేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.

**హర్షణీయం: భిక్షం గౌడ్, పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు**



పిఆర్‌టియు రాష్ట్ర శాఖ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీల కృషి ఫలితంగా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి టీచర్ల బదిలీలు, పదోన్నతులు చేపట్టడం హర్షణీయం. పిఆర్‌టియు రాష్ట్ర నాయకత్వానికి, ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలిపారు.



# పెద్దగట్టు జాతర పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

(మొదటి పేజీ తరువాయి..)

అధికారులు ఆదేశించడం జరిగింది. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండే విధంగా అన్ని చర్యలను తీసుకోవాలని కలెక్టర్ కోరారు. దుకాణాల ఏర్పాటు, ఎగ్జిబిషన్ పార్క్ ఏర్పాటు కేటాయింపు స్థలాలు పక్కగా ఉండాలి, వీటి ఏర్పాటు వల్ల భక్తుల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ప్రతి అంశాన్ని ముందుచూపు, ప్రణాళికలతో అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలకు సౌకర్యాలు కల్పించడంలో ఇబ్బందులు రావొద్దు అని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజేంద్రకుమార్, డీఎస్పీలు నాగభూషణం, వెంకటేశ్వర్‌రెడ్డి, రవి, మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, చివ్వెంల తాశీల్దార్ రంగారావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సీఐలు, పెద్దగట్టు చైర్మన్, చివ్వెంల మండల అధికారులు, ఎస్‌ఐలు ఉన్నారు.

# సెల్‌ఫోన్‌లతో బిజీ బిజీ

(మొదటి పేజీ తరువాయి..)

సెల్‌ఫోన్‌లో సోషల్ మీడియాతో కాలక్షేప ం చేస్తున్న సంఘటనలు నిత్యం చూడవచ్చు. వాట్సప్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ తదితర సామాజిక మాధ్యమాల వాడకంతో కలిగే లాభ నష్టాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. జరుగుతున్న సంఘటనలను గమనిస్తే పిల్లల తల్లిదండ్రులకు స్పష్టమవుతున్నాయి. సెల్‌ఫోన్ సోషల్ మీడియాకు బానిసలైతే పిల్లల భవిష్యత్‌కు ఇబ్బంది కలగక తప్పదు. పలు సంస్థలు సర్వే నిర వ్వహించగా దేశవ్యాప్తంగా 40 శాతం మంది పిల్లలు ఆన్‌లైన్ గేమ్‌లకు, సామాజిక మాధ్యమాలకు బానిసలైనట్లు పేర్కొంటున్నాయి. మున్ముందు మరింత పెరిగే అవకాశం లేకపోలేదంటున్నారు. 2019లో కోవిడ్ వ్యాప్తి తీవ్రమవడంతో విద్యా సంస్థలు మూసివేశారు. విద్యార్థులు నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వాలు ఆన్‌లైన్ క్లాసులు నిర్వహించాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు స్మార్ట్‌ఫోన్‌లు కొనివ్వక తప్పలేదు. క్లాసులు వినలేక పోతున్నామని కొందరు పిల్లలు తల్లిదండ్రులపై ఒత్తిడి తేవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో సెల్‌ఫోన్‌లు కొనిచ్చారు. దీంతో ఎక్కువ మంది పిల్లలు సామాజిక మాధ్యమాలకు అలవాటు పడ్డారు. రోజు రోజుకు వినియోగించే వారి సంఖ్య పెరుగుతూ వచ్చింది. ఫోన్ ఎలా ఆపరేట్ చేయాలో పిల్లలు పూర్తి స్థాయిలో తెలుసుకున్నారు. స్మార్ట్ ఫోన్‌లో ఉన్న ఫీచర్స్ అన్నీ తల్లిదండ్రులకు తెలియదు. పిల్లలు మాత్రం ఫీచర్స్ అన్నీ ఎలా ఆపరేట్ చేయాలో పూర్తి అవగాహన పెంచుకున్నారు. తెలియని ఫీచర్స్ తల్లిదండ్రులకు తెలియజేయడం, నేర్పే స్థాయికి ఎదిగారు. సామాజిక మాధ్యమాల్లో ప్రపంచాన్ని చూడవచ్చని, తెలియని విషయాలు తెలుసుకోవచ్చనే అభిప్రాయానికి పిల్లలు వచ్చారు. సామాజిక మాధ్యమాలు అధిక వినియోగంతో పిల్లలు అనుకున్న లక్ష్యం సాధించేందుకు నష్టం కూడా వాటిల్లుతుందని తల్లిదండ్రులు గమనించారు. ఇంటికి బంధువులు, స్నేహితులు వచ్చినప్పటికీ మాట్లాడే పరిస్థితి కూడా లేకుండా పోయింది. ఎవరి పని వారిదే అన్నట్లు పిల్లలు సామాజిక మాధ్యమాల వినియోగంలో మునిగి తేలేవారు. తలో వైపు కూర్చుని సెల్‌ఫోన్‌లు చూసుకోవడమే సరిపోయేది. ప్రస్తుతం కూడా ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి కనిపిస్తుంది. సోషల్ మీడియాపై పెద్దలు, పిల్లలు ఆధారపడుతుండడంతో మానసిక, శారీరక మార్పులు ఏర్పడే పరిస్థితులు కనిపిస్తున్నాయి. నిద్ర సరిపోకపోవడం, తీవ్రమైన ఒత్తిడి, తరుచుగా చికాకు పడడం వంటి పరిస్థితులు కనిపిస్తున్నాయి. చదువుపై కూడా శ్రద్ధ తగ్గే పరిస్థితులు నెలకొ ంటున్నాయి. సామాజిక మాధ్యమాల్లో ఆన్‌లైన్ గేమ్ లింకుల పేరిట ఆర్థికంగా నష్టపోతున్నారు. సోషల్ మీడియాలో పిల్లలు మంచిని గ్రహించాలే తప్ప నష్టపోయే అంశాలను పరిగణనలోకి తీసుకుంటే భవిష్యత్ దెబ్బతింటుంది. అవసరం మేరకు మాత్రమే సామాజిక మాధ్యమాలను ఉపయోగిస్తే ఎటువంటి ఇబ్బందులు తలెత్తవు. పిల్లలు, పెద్దలు రోజుకు 100 నుండి 150 సార్లు సెల్‌ఫోన్‌లను పరిశీలించుకుంటున్నట్లు సర్వేలు చెబుతున్నాయి. ఎక్కువ శాతం సమాచారం వాట్సప్ ద్వారానే పంపుతుండడంతో ఎక్కువ పర్యాయాలు సెల్‌ఫోన్‌లను చెక్ చేయాల్సిన పరిస్థితి నెలకొంది. కొన్ని సందర్భాలల్లో తల్లిదండ్రులు తమ పిల్లలకు నచ్చజెప్పుతున్నప్పటికీ వినడం లేదు. పిల్లలు సామాజిక మాధ్యమాలకు మరింత బానిసలు కాకుండా ఉండేందుకు తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. గత ఐదేళ్లుగా సామాజిక మాధ్యమాల వినియోగం మరింత ఎక్కువైంది. టెక్నాలజి అభివృద్ధి చెందుతున్నా కొద్ది నూతన ఆవిష్కరణలు వస్తున్నాయి. ఈ క్రమంలో ప్రతీది తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.

# పదోన్నతులలో 10శాతం రిజర్వేషన్ అమలు చేయాలని మంత్రి సత్యవతి రాథోడ్‌కు వినతి

**మాడ్గులపల్లి, జనవరి 20 ప్రభాతవార్త:**

విద్యాశాఖలో పదోన్నతుల ద్వారా భర్తీ చేయనున్న ప్రతి పోస్టులో 10శాతం రిజర్వేషన్ అమలుపర్చేలా విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ బంజారా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మాడ్గులపల్లి మండల కేంద్రానికి విచ్చేసిన రాష్ట్ర గిరిజన, శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బంజారా ఉద్యోగుల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు మాలోతు దశరథనాయక్ మాట్లాడుతూ క్యాడర్ స్ట్రెంత్‌తో సంబంధ లేకుండా పదోన్నతి కల్పించనున్న ప్రతి పోస్టులో గిరిజన రిజర్వేషన్ ప్రకారం రోస్టర్‌లో అవకాశం కల్పించాలని కోరారు. కొత్త రోస్టర్ ప్రకారం పదోన్నతిలో రిజర్వేషన్ అమలుపర్చేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ కచ్చితంగా రిజర్వేషన్ అమలు పర్చేలా రాష్ట్రంలోని అన్ని ఉద్యోగ సంఘం సూచనను దృష్టిలో పెట్టుకుని మరోసారి విద్యాశాఖ అధికారులకు తగు చర్యల నిమిత్తం ఆదేశిస్తామని అన్నారు. వినతిపత్రం సమర్పించిన వారిలో డివిజనల్ డిప్యూటీ స్టాటికల్ అధికారులు లస్కర్‌నాయక్, కిషన్‌నాయక్, బంజారా ఉద్యోగ సంఘం నాయకులు శంకర్‌నాయక్, పంతులు నాయక్, లాలునాయక్ పాల్గొన్నారు.

# ఫార్మా కంపెనీ వద్దే వద్దు

(మొదటి పేజీ తరువాయి..)

స్థానికులు వ్యతిరేకిస్తున్నారు. సర్వేల్, గుజ్జ, ఇప్పర్తి, కిష్టాపురం రెవెన్యూ పరిధిలో ఏర్పాటు చేయబోతున్న ఫార్మా కంపెనీలకు వ్యతిరేకంగా ప్రజలు చేపట్టిన ఆందోళన ఉధృతమవుతుంది.

తమ ప్రాంతంలో ఫార్మా పరిశ్రమ వద్దే వద్దు అంటూ స్థానికులు గ్రామసభ ఏర్పాటు చేసి సర్పంచ్ నందిపాటి రాధా రమేష్, ఉపసర్పంచ్ ఆకుల అనిల్, గ్రామ పాలకవర్గం మారెమ్మ, భూపాల్, బోయ సతీష్, బిజెపి నాయకులు బోయ సురేష్, గ్రామ ప్రజలు, మహిళల ఆధ్వర్యంలో తీర్మానం చేశారు. ఫార్మా కంపెనీ అనుమతులను రద్దు చేయాలని మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాల్లో, కలెక్టరేట్‌లో వినతులు ఇవ్వడం జరిగిందని టీఎస్ ఐపాస్ ద్వారా జారీ చేసిన అనుమతులను తక్షణమే రద్దు చేయాలని, ఫార్మా కంపెనీ నిర్మాణం జరిగే చోట చుట్టుపక్కల గ్రామాల ప్రజాప్రతినిధులతో కలిసి ఆందోళన కార్యక్రమం చేపట్టి నిర్మాణ పనులు ఆపివేశారు. ఇప్పటికే ఫార్మా కంపెనీలు ఉన్న చౌటుప్పల్, గుండ్రాంపల్లి, ఆరెగూడెం వంటి గ్రామాల్లో వాస్తవంగానే పరిస్థితి ఇబ్బందికరంగా ఉందన్నారు. కాలుష్య కోరల్లో చిక్కుకుని అల్లాడుతున్నామని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫార్మా కంపెనీల ఏర్పాటుకు అనుమతిసూ్త స్వచ్ఛంధంగా ముందుకు వచ్చామని, కంపెనీలు వస్తే మా గ్రామాలు బాగుపడతాయని ఆశతో ఏర్పాటుకు అంగీకరించామని, కాలుష్యం ఈ స్థాయిలో ఉంటుందని అనుకోలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగాలు రాకపోగా భూగర్భ జలాలు కలుషితమై పొలాల్లో పంటలు పండడం లేదని, గర్భిణీల్లో అబార్షన్లు పెరిగాయని, ప్రజలందరికీ అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని కన్నీరు పెడుతున్నారు. కాలుష్యం కారణంగా ఇక్కడ మనుషులు బతికే పరిస్థితి లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా ఏర్పాటు చేసిన గ్రామాల్లో పట్టిన దుస్థితి మనకు రాకుండా ఉండాలంటే మన పరిసర ప్రాంతాల్లో కళ్ల ఎదుట జరుగుతున్న పరిణామాలనరు గుర్తుంచుకుని ఈ రసాయన కంపెనీలను బహిష్కరించేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా నడవాలని ప్రజల్లో చైతన్యం ఏర్పడింది.

**కాలుష్యం పెరిగి భవిష్యత్ తరాలు ఇబ్బంది పడాల్సి వస్తుంది: బొజ్జ సుజాత శ్రీను, ఇప్పర్తి గ్రామ సర్పంచ్**

ఫార్మాసిటీ కారణంగా కాలుష్యం పెరిగి భవిష్యత్ తరాలు ఇబ్బందులు పడాల్సి వస్తుందని, ఇప్పటికే కంపెనీలు ఉన్న ప్రాంతాల్లో కాలుష్యం ఎంత దారుణంగా ఉందో చూస్తూనే ఉన్నాం. ఆ ప్రాంతాల్లో మంచి గాలి లేదు. నీరు లేదు. మాకు అలాంటి బతుకు వద్దు. తమ ప్రాంతాల్లో ఫారా ్మసిటీ ఏర్పాటు చేస్తే తమ భవిష్యత్ కూడా అలాగే ఉంటుందని, తక్షణమే ప్రభుత్వం ఫార్మా కంపెనీ అనుమతులను రద్దు చేయాలి.

**పార్టీలకతీతంగా ఫార్మా కంపెనీని బహిష్కరిస్తాం: భీమనపల్లి సైదులు, కిష్టాపురం, ఇప్పర్తి ఎంపిటిసి**

పార్టీలకతీతంగా కిష్టాపురం గ్రామ రెవిన్యూ పరిధిలో ఏర్పాటు చేసు ఫార్మా కంపెనీని గ్రామ ప్రజలు కంపెనీ ఏర్పాటును బహిష్కరించేందుకు నడుం బిగించాలని, ఫార్మా కంపెనీ నిర్మాణాన్ని అడ్డుకుని పూర్తిగా ఇక్కడి నుండే బహిష్కరించాలి. రసాయన కంపెనీ ఏర్పాటుతో మన జీవన వ్యవస్థ స్తంభించి అనేక అనర్థాలు ఎదుర్కోవాల్సి వస్తుందని, పూర్తిగా గాలి, నీరు కలుషితమై ఆరోగ్యాలపై చాలా ప్రభావం చూపించే అవకాశం ఉంది. ప్రభుత్వం టీఎస్ ఐపాస్ ద్వారా జారీ చేసిన అనుమతులను రద్దు చేసి ప్రజల జీవితాలను కాపాడాలి.

**సహజ వనరులను కోల్పోతాము: ఆకుల ముత్యాలు, గుజ్జ గ్రామం**

రసాయనిక పరిశ్రమను మా పరిసర ప్రాంతాల్లో నిర్మించడం వలన సహజ వనరులను కోల్పోయి దుర్భరమైన జీవితాన్ని గడపవలసి వస్తుందని పర్యావరణానికి, జీవన విధానానికి వ్యతిరేకంగా ఉండే ఫార్మా కంపెనీలను ఈ ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి మార్చాలి.

**రెక్కాడితేనే డొక్క నిండని జీవితం మాది: కొర్ల నరసింహారెడ్డి, గుజ్జ**

రెక్కాడితేనే డొక్క నిండని మా జీవితాల్లో విషం చిమ్మవద్దని వ్యవసాయాధారిత భూములను తమ సంప్రదాయంగా సాగు చేసుకుంటూ జీవనాన్ని గడుపుతున్నాము. ఇలాంటి ప్రదేశాల్లో రసాయనిక కంపెనీలను ఏర్పాటు చేసి మా జీవితాలు బుగ్గిపాలు చేయవద్దని, రసాయనిక కంపెనీ వలన విడుదలయ్యే విష పదార్థాలకు సారవంతమైన భూములు పాడైపోయి పంటలు పండక గాలి, నీరు కాలుష్యం అవుతాయి. పశువులకు అనేక వ్యాధులు సోకుతాయని, తాగేందుకు మంచి నీరు కరువై విలవిలలాడాల్సి వస్తుంది. ఇలాంటి కంపెనీలను మా ప్రాంతంలో నిర్మిస్తే అడ్డుకుంటాము.

# పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజురీఎంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

*మునుగోడు, జనవరి 20 ప్రభాతవార్త*



రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలు, ఉపకార వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బిజెవైఎం ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెవైఎం మండల అధ్యక్షుడు జీడిమెట్ల జానీ మాట్లాడుతూ ప్రభుత్వం ఫీజు రీఎంబర్స్ మెంట్‌లు, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకపోవడంతో చదువులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని దీంతో పేద, మద్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమవుతున్నారన్నారు. ఎనిమిది సంవత్సరాల పాలనలో ఏ ఒక్క రోజైనా రాష్ట్రంలో ఉన్న విద్యా వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస యలపై సమీక్షలు చేయకపోవడంతో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింద న్నారు. 18 లక్షల మంది విద్యార్థులకు ఫీజురీఎంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల రూపంలో సుమారు రూ. 5 వేల కోట్లు పెండింగ్‌లో ఉన్న కారణంగా యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా మనోవేధనకు గురి చేస్తున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే బకాయి ఫీజులు, ఉపకార వేతనాలు వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో క్రాంతికుమార్, నరేందర్, శివ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

## బిజెపి నాయకుల అరెస్టు - విడుదల

*మర్రిగూడ, జనవరి 20 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని మాజీ ఎంపిటిసి, బిజెపి జిల్లా నాయకులు వెంకటంపేట బాలయ్య విమర్శించారు. బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలు, ఉపకార వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఫీజు రీఎంబర్స్‌మెంట్‌లు, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకపోవడంతో చదువులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని దీంతో పేద, మద్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమవుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే బకాయి ఫీజులు, ఉపకార వేతనాలు వెంటనే విడుదల చేయాలన్నారు. ధర్నా చేస్తున్న బిజెపి నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నర్రా పరమేష్, బోయపల్లి రాజుగౌడ్, రాజేందర్‌నాయక్, పల్లె వెంకటేష్, రామలింగం, మామిడి పరశురామ్,



యాదగిరిగౌడ్, శేఖర్, జరుపుల సుమన్, బాలాజినాయక్, అయిలి పెద్దయ్యగౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గర్భకోశ వ్యాధుల నివారణ శిబిరం

*అనంతగిరి, జనవరి 20 ప్రభాతవార్త*



మండలంలోని అమీనాబాద్ గ్రామంలో పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశువు లకు ఉచిత గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స శిబిరాన్ని శుక్రవారం సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పశు వైద్యాధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామా ల్లో పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో నిర్వహించే శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు నిర్వహిసు ్తన్నందున రైతులు ముందుకు రావా లన్నారు. 45 పశువులకు చికిత్సలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి సురేంద్ర, డాక్టర్ రవికుమార్, పశు వైద్య సిబ్బంది చిరంజీవి, గోపాలమిత్రలు గోపాల్‌రావు, సరితారెడ్డి, ప్రైవేట్ వ్యాక్సినేటర్స్ కరుణాకర్, ప్రదీప్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డును తొలగించాలి

*అనంతగిరి, జనవరి 20 ప్రభాతవార్త*



మండల పరిధిలోని వెంకట్రాంపురం గ్రామ సమీపంలో కోదాడ మున్సిపాలిటీ చెత్త వేయడం కోసం ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డును తక్షణమే తొలగించాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షురాలు నలమాద పద్మావతిరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ కోదాడ మున్సిపాలిటీ పరిధిలో చెత్తను సేకరించి వెంకట్రాంపురం సమీపంలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేసి వ్యర్థాలను వేయడం వలన గ్రామ ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. అంతే కాకుండా గాలితో పాటు భూగర్భ జలాలు కలుషితమై నిరుపేద ప్రజలు అనారోగ్యాల పాలై వివిధ రకాల వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. గ్రామస్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని డంపింగ్ యార్డును తొలగించాలని ఆమె డిమాండ్ చేశారు.

# కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించిన ప్రత్యేక అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి

*అనంతగిరి, జనవరి 20 ప్రభాతవార్త*



మండలంలోని అన్ని గ్రామాల్లో రెండవ విడత కంటి వెలుగు కార్య క్రమాన్ని విజయవంతంగా కొనసాగుతుంది. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని కంటి వెలుగు ప్రత్యేక అధికారి, జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పరిశీలించారు. మాట్లాడుతూ 100 రోజుల పాటు జరిగే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలన్నారు. ప్రభుత్వం మంచి లక్ష్యంతో కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినందున ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు. మండలంలో నిర్ణయించిన షెడ్యూలు ప్రకారం కంటి వెలుగు శిబిరాలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వికారాబాద్ ఎస్పీని పరామర్శించిన మంత్రి సత్యవతి రాథోడ్

*మునగాల, జనవరి 20 ప్రభాతవార్త*




మండల పరిధిలోని మాధవరం గ్రామానికి చెందిన వికారాబాద్ జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి తండ్రి హనుమారెడ్డి ఇటీవల మృతి చెందడంతో శుక్రవారం గిరిజన సంక్షేమ, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ వారి నివాసానికి వెళ్లి కోటిరెడ్డిని పరామర్శించారు. ఈ సందర ్భంగా హనుమారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. హనుమారెడ్డి మృతి చాలా భాదాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి, యలకా వెంకటరెడ్డి, పలువురు ప్రముఖులు, కోటిరెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న కంటి వెలుగు కార్యక్రమం

*మర్రిగూడ, జనవరి 20 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం మండల వ్యాప్తంగా రెండవ రోజు కొనసాగింది. ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజాప్రతినిధులు, అధికారులు కోరు తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు దేశానికి దిశానిర్దేశం కావాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి, మెండు నరి ్సంహారెడ్డి, జడ్పీటీసి పాశం సురేందర్‌రెడ్డి, మర్రి గూడ సర్పంచ్ నల్ల యాదయ్య, డాక్టర్లు దీపక్, విజయ్, ఎంపీడీవో వెంకటే శ్వరరావు, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో ఝాన్సీ, రామిరెడ్డి, పందుల కృష్ణ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మై ఛాయిస్ - మై ఫ్యూచర్‌పై అవగాహన సదస్సు

*మునగాల, జనవరి 20 ప్రభాతవార్త*

స్థానిక ఆదర్శ పాఠశాలలో శుక్రవారం పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులకు భవిష్యత్ లక్ష్యాలకు సంబంధించి నా భవిష్యత్ – నా ఎంపిక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐఐటి మద్రాస్ ప్రతినిధి కె. బాలరాజు, సైన్స్ ఫర్ బెటర్ సొసైటీ తరపున జగదీశ్వర్‌లు పాల్గొన్నారు. విద్యార్థులు వారి అభిరుచి మేరకు భవిష్యత్ లక్ష్యాలను, భవిష్యత్‌లో చదువుకునే వివిధ రకాల కోర్సుల గురించి పూర్తిగా అవగాహన పెంపొందించుకోవాలన్నారు. నిత్యజీవితంలో సైన్స్ ప్రాధాన్యత, వివిధ అంశాలలో సైన్స్ ప్రాముఖ్యతను సైన్స్ ఫర్ బెటర్ సొసైటీ వారు వివరించారు. ఈ సందర్భంగా దాదాపు 32 సైన్స్ అంవశాలకు సంబంధించిన 250 పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి, ప్రోగ్రాం పాఠశాల కోఆర్డినేటర్ ప్రసన్నకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# ఉరేసుకుని యువకుడు మృతి

*చౌటుప్పల్, జనవరి 20 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం దామెర గ్రామానికి చెందిన ఊడుగు హరీష్(19) అనారోగ్యంతో శుక్రవారం ఇంట్లో దూలానికి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఊడుగు లక్ష్మణ్ కుమారుడైన హరీష్ డిగ్రీ మొదటి సం.రం చదువుతున్నాడు. గత 15 రోజులుగా దిగాలు చెందుతూ ఇంట్లోనే ఉంటున్నాడు. తండ్రి ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్న తరుణంలో బయటికి వెళ్లిన సమయంలో ఇంట్లో ఎవ్వరు లేనిది చూసి దూలానికి చీరెతో ఉరేసుకుని మృతి చెందాడు. తండ్రి ఇంటికి తిరిగి వచ్చే సమయానికి ఉరేసుకుని మృతి చెందాడని, ఈ మేరకు తండ్రి లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు కేసు ధర్యాప్తు జరుపుతున్నట్లు ఇన్స్‌పెక్టర మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు.

## గ్రామాల సమగ్ర అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం



*నూతనకల్, జనవరి 20, ప్రభాతవార్త:*
గ్రామాల సమగ్ర అభివృద్ధియే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి జడ్పిటీసీ కందాల దామోదర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య ప్రత్యేక నిధుల నుండి 15 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సంరదర్భంగా వారు మాట్లాడుతూ అన్ని గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పించడం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అద్యక్షులు చూడి లింగారెడ్డి పార్టీ సీనియర్ నాయకులు పన్నాల సైదిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు తాడూరి సైదులు, మరికంటి పరమేష్, తాడూరి లింగయ్య, జటంగి వెంకన్న, చౌగాని యాదగిరి, తండు మహేష్, మరికంటి సైదులు, సైదిరెడ్డి, లింగయ్య, బాస్కర్, శ్రీహరి, రంగారెడ్డి, శ్రీను, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రజాకార్ల దాడిలో మా అక్క సమిధ



*రాజాపేట, జనవరి 20, ప్రభాతవార్త:*
భారత కమ్యూనిస్టు పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా సీపీఐ కార్యవర్గం కార్యకర్తల సోషల్ మీడియా సమావేశం శుక్రవారం మూటకొండూరులో జరగగా, రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన కవి రచయిత బోగ హరినాథ్ రచించిన రజాకారుల దాడిలో మా అక్క సమిధ యదార్ధ ఘటనలు పుస్తక రూపకంగా కమ్యూనిస్టులగాధను రచించినందున రచయిత బోగ హరినాధుని యాదాద్రి భువనగిరి జిల్లా కమ్యూనిస్టు కార్యవర్గం కార్యకర్తలు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించి, పుస్తక ఆవిష్కరణ చేసి బోగ హరినాధుని ప్రతి ఒక్కరు అభినందించారు.

## అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం పోషణమాసం సభ



*రాజాపేట, జనవరి 20, ప్రభాతవార్త:*
రాజాపేట మండలం బొందుగుల గ్రామ 1,2,3 అంగన్వాడి కేంద్రం టీచర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం పోషణ మాసం సభకు ముఖ్యఅతిథిగా ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరిగౌడ్ హాజరయ్యారు. అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని, అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం తీసుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించిన మహిళలకు ఆడపిల్ల పుడితే 13,000/, మగ పిల్లవాడు పుడితే 12,000/ రూపాయలు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, అంగన్వాడి కేంద్రంలో ఇచ్చే పాలు, గుడ్లు బాలింతలు, గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలని పిల్లలపై జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## సీఎస్ శాంతాకుమారి, సీపీ చౌహాన్‌ను కలిసిన గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి





*యాదగిరిగుట్ట, జనవరి 20, ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతాకుమారి, రాచకొండ పోలీస్ కమిషనర్ దేవేంద్రసింగ్ చౌహాన్‌ను శుక్రవారం హైదరాబాద్‌లో ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యాదాద్రి లడ్డూ ప్రసాదం అందజేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో తమ మార్క్ చూపాలని ఆమె ఆకాంక్షించారు.

## ఫీజు రియంబర్స్ మెంట్‌పై రాజాపేటలో బీజేవైఎం నిరసన



*రాజాపేట, జనవరి 20, ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్రంలోని 18 లక్షలకుపైగా విద్యార్థుల స్కాలర్ షిప్పులు, ఫీజు రియంబర్స్ మెంట్ విడుదలను డిమాండ్ చేస్తూ రాజాపేట బీజేవైఎం ఆద్వర్యంలో శుక్రవారం రాజాపేటలో నిరసన కార్యక్రమం జరిగింది.

## ప్రముఖ పుణ్యక్షేత్రాలను సందర్శించిన రఘునాథపురం ఆర్యవైశ్య సంఘం









*రాజాపేట, జనవరి 20, ప్రభాతవార్త:*
రాజాపేట మండలం రఘునాథపురం ఆర్యవైశ్యం సంఘం ఆధ్వర్యంలో మూడు రోజులపాటు ప్రముఖ పుణ్యక్షేత్రాలను సందర్శించారు. శుక్రవారం వారు వివరాలు తెలిపారు. శిరిడి, కాలారామ, పంచవటి, జ్యోతిర్లింగం, త్రయంబకేశ్వర్, సప్త శృంగి అమ్మవారి దర్శనం, శని శజ్ఞాపూర్, జ్యోతిర్లింగం గృశ్నేశ్వర్, ఎల్లోరా, మినీ తాజ్ మహల్ లతో పాటు పలు పుణ్యక్షేత్రాలను సందర్శించి ప్రత్యేకంగా పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. రఘునాథపురం పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గందె శంకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో జరిగింది.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



*రాజాపేట, జనవరి 20, ప్రభాతవార్త:*
రాజాపేట మండలం పారుపల్లి గ్రామానికి చెందిన వట్టిపల్లి వెంకటయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సహాయం అందజేసి వారి పిల్లల చదువులకు అండగా ఉంటామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజవకర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల అయిలయ్య భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పారుపల్లి గ్రామస్తులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## బీజెవైఎం ఆధ్వర్యంలో రాస్తారోకో



*ఆలేరుటౌన్, జనవరి 20, ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్రంలోని 18 లక్షలకు పైగా విద్యార్థుల స్కాలర్ పిప్పులు, ఫీజు రియంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని బీజేవైఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. శుక్రవారం స్థానిక రైల్వేగేట్ ఆవరణంలో బీఆర్ఎస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం పట్టణ అద్యక్షులు పేరపు ఆనంద్ బీజేపీ పట్టణ అధ్యక్షులు బడుగు బహంగీర్ బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కమటం ప్రశాంత్ బీజేవైఎం జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు, వార్డు కౌన్సిలర్ సంగు భౌపతి, జిల్లా కార్యవర్గ సభ్యులు పాశికంటి సంపత్ బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి పులిపలుపుల మహేస్, ఉపాధ్యక్షులు కళ్లెం రాజు, కార్యదర్శులు అయిలి సందీప్, కుడికాల మురళి, బీజేవైఎం నాయకులు మైదం బాస్కర్, కటకం వెంకటేశ్, బిరుకూరి ప్రధీప్, అరవింద్, శ్రావణ్, అనిల్, ఉదయ్, మున్నా సాయికృష్ణ, వినీత్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టు రోడ్డును మరమ్మత్తు చేయండి

*నార్కట్‌పల్లి, జనవరి 20 ప్రభాతవార్త*



నిత్యం రద్దీగా ఉండే మండల కేంద్రంలోని ఇండియన్ బ్యాంకు ముందు ఉన్న కల్వర్టు వద్ద రోడ్డు గుంతల మయంగా ఉండడంతో వాహన చోదకులకు, పాదచారులకు తవ్రమైన ఇబ్బందులు కలుగుతున్నాయని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మరమ్మత్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, అధికారులు ఈ దిశగా దృష్టి సారించాలని అక్కెనపల్లి మాజి ఎంపిటిసి, ఎఫ్‌సిఎస్ డైరెక్టర్ కొమ్ము యాదయ్య ఒక ప్రకటనలో కోరారు.

## ఆర్‌టిసి సేవలను సద్వినియోగపరుచుకోవాలి

*నార్కట్‌పల్లి, జనవరి 20 ప్రభాతవార్త*



పపేద మధ్య తరగతి వర్గాల ప్రజల ప్రయాణ సారధి ఆర్‌టిసిని అందరూ ఆదరించాలని నార్కట్‌పల్లి డిపో మేనేజర్ వెంకటమ్మ అన్నారు. శుక్రవారం నార్కట్‌పల్లి క్రాస్ రోడ్డు వద్ద నిర్వహించిన ప్రజల వద్దకు ఆర్‌టిసి కార్యక్రమంలో భాగంగా ప్రయాణీకులకు అవగాహన కల్పించారు. ఆర్‌టిసి అందిస్తున్న వివిధ సేవలతో పాటు బస్సు పాసులను ప్రయాణీకులు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. కార్యక్రమంలో డిపో సిబ్బంది నర్సింహ్మా, యాసిన్ అలీ, పరమేశ్వరులు, మదనాచారి, సుధాకర్, సాయినాథ్ మరియు ప్రయాణీకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో పలువురి చేరికలు

*నార్కట్‌పల్లి, జనవరి 20 ప్రభాతవార్త*
ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోనే కాక జాతీయ స్థాయిలో అన్ని వర్గాల అభివృద్ధికి పాటుపడే బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతూనే ఉన్నాయి. మండలంలోని బాజకుంట గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచుకున్నారు. శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయంలో వారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ పార్టీ అభివృద్ధికి కషి చేయాలని అన్నారు. పార్టీలో చేరిన వారిలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొండూరు రాజు, సతీష్, ప్రశాంత్ రెడ్డి, నాగార్జున రెడ్డి, మధు, శ్రీకాంత్ రెడ్డి, రవి, ఉపేందర్, యాదిరెడ్డి తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు వాజిద్ అలీ, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పిటీసీ వీరప్రసాద్ జన్మదిన వేడుకలు

అర్వపల్లి, జనవరి 20, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో జడ్పిటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ గాదరి కిషోర్‌కుమార్‌ని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. అభిమానులు, పార్టీ కార్యకర్తల మధ్య భారీ కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## గంగమ్మను పరామర్శించిన ఎంపీపీ



పెన్‌పహాడ్, జనవరి 20, ప్రభాతవార్త:

మండల పరిధిలోని మాచారం గ్రామానికి చెందిన వీరబోయిన గంగమ్మ గత కొన్ని రోజులుగా గుండె జబ్బుతో బాధపడుతుండగా ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఇట్టి విషయాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు గుంటకండ్ల జగదీస్‌రెడ్డి దృష్టికి తీసుకుపోగా సహృదయంతో గుండె శస్త్ర చికిత్స నిమిత్తం రూ.2 లక్షల 50 వేలు నిధులు మంజూరు చేయగా అట్టి నిధులతో గుండె ఆపరేషన్ చేయించుకున్న గంగమ్మను శుక్రవారం ఎంపీపీ నెమ్మాది భిక్షం ఆమెను పరామర్శించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోలక సైదమ్మ, బొబ్బయ్య, పీఏసీఎస్ చైర్మన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, టీఆర్ఎస్ నాయకులు అని రెడ్డి వెంకట్‌రెడ్డి, ఉపసర్పంచ్ భూక్య నాగయ్య, పల్లె సైదులు, కొండ జానకిరాములు, భూక్య నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కేంద్రాన్ని సందర్శించిన డిఎంహెచ్ఓ



పెన్‌పహాడ్, జనవరి 20, ప్రభాతవార్త:

మండల పరిధిలోని అనాజీపురంలోని జెడీపీహెచ్ఎస్లో నిర్వహిస్తున్న కంటి వెలుగు కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి కోటాచలం శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కంటి సమస్యలు ఉన్నా ప్రతి ఒక్కరికి వైద్య సిబ్బంది విధిగా కంటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ హర్షవర్ధన్, ప్రోగాం ఇంచార్జి ఎస్సీ కార్పొరేషన్ జిల్లా ఇడి శిరీష, డాక్టర్ స్రవంతి, హెచ్ఇఓ చంద్రశేఖర్‌రాజు, వెంకటరమణ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ



అర్వపల్లి, జనవరి 20, ప్రభాతవార్త:

మండల పరిధిలోని అడివెముల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ వార్డు సభ్యుడు నిమ్మనగోటి అనిత బుచ్చిరాములు కుమార్తె సంజన నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో ఎంపీపీ మన్నే రేణుక లక్ష్మీ నర్సయ్య యాదవ్ పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెరమాన్ల పద్మ వెంకటయ్య, మేడబోయిన రామసాని, తెలంగాణ సంస్కృతిక సారథి కళాకారుడు మేడిపల్లి వేణు, వార్డు మెంబర్స్ మద్ది అంజయ్య, మాధగాని అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కంటివెలుగు శిబిరాన్ని పరిశీలించిన ఎంపీపీ



పెన్‌పహాడ్, జనవరి 20, ప్రభాతవార్త:

మండల పరిధిలోని జల్మాల్ కుంట గ్రామంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ నెమ్మాది భిక్షం శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కంటి పరీక్షల నిర్వహణను సందర్శించి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటి వెలుగు పరీక్షల ద్వారా అంధకారం దూరమౌతుందని అన్నారు. అనంతరం అవసరమైన వారికి కల్లదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, ఇంచార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఎంపీఓ నరేష్, సర్పంచ్ ధరావత్, రెచల్ నాగేందర్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కొండ జానకిరాములు, తూముల ఇంద్రసేనారావు, వైద్య, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం పంపిణీ



ఆలేరుటౌన్, జనవరి 20, ప్రభాతవార్త:

పట్టణ కేంద్రంలో 5వ వార్డు క్రాంతి నగర్‌కు చెందిన చింతకింది సత్యనారాయన ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని పద్మశాలి చేయూత సభ్యులు శుక్రవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలికి చేయూత సభ్యులు చిక్క శ్రావన్‌కుమార్, వంగరి శివకుమార్, చింతకింది వెంకటేశ్, గజ్జల రమేష్, డాక్టర్ చింతకింది రమేష్, బేతి బాలరాజు, ఎన్నం సోమరాజు, ఎలగందుల దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



నూతనకల్, జనవరి 20, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ ఇందిరా కోరారు. శుక్రవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ కంటి పరీక్షలు నిర్వహించిన వారికి ఉచితంగా అద్దాలు, మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి ఆశ్రిత మాణిక్యమ్మ, జ్యోతి రాజేశ్వరి, రేణుక, సంతోష్, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ పథకం అమలు చేయాలి

నేరేడుచర్లరూరల్ జనవరి 20 ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ రాష్ట్రంలో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య యోజన పథకాన్ని అమలు చేయాలని బహుజన్ సమాజ్‌పార్టీ మండల నాయకులు తక్కెళ్ల నాగార్జున ప్రభుత్వాన్ని కోరారు. పేద ప్రజల సంక్షేమానికి ఆరోగ్య రక్షణకు ఆయుషా ్మన్ భారత్ పథకాన్ని అమలు చేయాలని ఆయన కోరారు. అధికారులు వెంటనే అందరికీ వర్తించేలా ఈ పథకాన్ని అమలు చేయాలని కోరారు.

## నేటి బాలలే రేపటి పౌరులు



తుంగతుర్తి, జనవరి 20, ప్రభాతవార్త:

నేటి బాలలే రేపటి పౌరులని దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో విద్యార్థులే కీలకమని మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ అన్నారు. మండల పరిధిలోని వెలుగుపల్లి ప్రాథమిక పాఠశాలలో టీఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు పింగలి శ్రీపాల్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం పిఆర్టియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచి విద్యార్థులకు పలకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పూల రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి మంచి స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కమలాకర్ రావు, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ, డీసీఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు, యాదాద్రి, సూర్యాపేట జిల్లాల పిఆర్‌టియు అధ్యక్షులు కార్యదర్శులు రామ్మోహన్‌రావు, ధర్మారవు వెంకటయ్య, చంద్రశేఖర్, రామలింగారెడ్డి, మండల విద్యాదికారి బోయిని లింగయ్య, పీఆర్టియు మండల అధ్యక్షులు ఎర్ర హరికిషన్, చంద్రశేఖర్, రవీందర్, మధు, కాజా సాబ్, రవీందర్, సత్యనారాయణ, సురేందర్‌రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు మల్లెపాక రాములు, పాలడుగు జలందర్, సోమేష్, కమలాకర్, యాదగిరి, ప్రసాద్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పలువురికి పరామర్శ, ఆర్థిక సహాయం



నార్కట్‌పల్లి, జనవరి 20 ప్రభాతవార్త

పలు కారణాలతో మండలంలోని వివిధ గ్రామాలలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను శుక్రవారం స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందజేసి ధైర్యాన్ని కల్పించారు. మండలంలోని తొండల్‌వాయి గ్రామానికి చెందిన తోట్ల సత్యనారాయణ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆయన మృత దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి 50,000/-ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదే గ్రామానికి చెందిన నక్క అయోధ్య అనారోగ్యంతో మృతి చెందగా ఆయన మృత దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు 10,000/-ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఎ.పి.లింగోటం గ్రామానికి చెందిన మేకల వెంకన్న మృతి చెందగా ఆయన మృత దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రతీ ఒక్కరికీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ప్రేరణతో అండగా నిలుస్తామని అన్నారు.

## ప్రకృతిని కాపాడే దిశగా.....



నార్కట్‌పల్లి, జనవరి 20 ప్రభాతవార్త

ఢిల్లీ తరహాలో మన వద్ద వాతావరణ కాలుష్యం వల్ల ఇబ్బందులు ఏర్పడకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సాహంతో రాష్ట్రంలో ఈ మధ్య అధికంగా వినియోగంలోకి వస్తున్న విద్యుత్ వాహనాలపై అందరికీ అవగాన కల్పించడంతో పాటు వాటి వినియోగానికి అవసరమ్యే చార్జింగ్ బంక్‌లను జిల్లాలోనే మొదటి విద్యుత్ చారి ్జంగ్ బంక్ మండలంలో ప్రారంభమయ్యింది. వివరాలలోకి వెళ్ళగా విద్యుత్ వాహనాలు ఒక సారి పూర్తిగా చర్జింగ్ పెడితే దాదాపు 300 కిలోమీటర్ల నడుస్తాయి, కావున వాటిని సమయానుసారం బ్యాటరీ చార్జ్ చేయడానికి వీలుగా జాతీయ రహదారిపై వెళ్ళే వాహనాలకు సౌలభ్యకరంగా ఉండే విధంగా జాతీయ రహదారిపై ఉన్న న్యూ వివేరా హోటల్ ఆవరణలో హుండయి కంపెనీ వారి విద్యుత్ బంక్‌ను ఏర్పాటు చేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకుని పర్యావరణానికి హాని కలుగకుండా ఉండే విధంగా అందరూ సాంప్రదాయేతర ఇంధన వాహనాల వినియోగాన్ని పెంచాలని నిర్వాహకులు కోరారు.

# డంపింగ్ యార్డుల తొలగించాలని గ్రామస్తుల ధర్నా

*అనంతగిరి, జనవరి 20 ప్రభాతవార్త*

మండల పరిధిలోని వెంకట్రాంపురం గ్రామ రెవిన్యూ పరిధిలో ఉన్న డంపింగ్ యార్డు వలన అనారోగ్యం పాలవుతున్నామని స్థానికులతో పాటు అఖిలపక్ష నాయకులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. డంపింగ్ యార్డు నుండి వెలువడే కాలుష్యం, విషవాయువులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుందని, పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు డంపింగ్ యార్డు నుండి వచ్చే పొగ వలన ఇబ్బందులకు గురవుతున్నారని నిరసన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 2011లో కోదాడ చెరువు వద్ద ఆరు ఎకరాలు డంపింగ్ యార్డును కేటాయించారని, డంపింగ్ యార్డు కొరకు కేటాయించిన భూమిని కొందరు అక్రమార్కులు కబ్జా చేసి వెంకట్రాంపురం పరిధిలో డంపింగ్ యార్డును కేటాయించడం



భాదాకరమన్నారు. తక్షణమే స్థానిక ప్రజల ఆరోగ్య సమస్యలను దృష్టిలో పెట్టుకుని ఇక్కడి నుండి డంపింగ్ యార్డును తరలించాలని లేని పక్షంలో ముందు పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామన్నారు. మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు గింజుపల్లి రమేష్ మాట్లాడుతూ స్థానిక ప్రజలు సంయమనం పాటించి నిరసనను విరమించాలని కోరారు. డంపింగ్ యార్డు వలన వెంకట్రాంపురం గ్రామ ప్రజలు పడుతున్న అవస్థలను, ఆరోగ్య సమస్యలను ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ దృష్టికి తీసుకెళ్లామని నెల రోజుల్లో ఉన్నతాధికారులతో చర్చించి డంపింగ్ యార్డును ప్రస్తుతం ఉన్న ప్రదేశం నుండి తరలించే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని తెలిపారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ డంపింగ్ యార్డు సమస్యను ఎమ్మెల్యే, మంత్రి జగదీష్‌రెడ్డి సహకారంతో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి డంపింగ్ యార్డు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తామన్నారు.

# కంటి వెలుగు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం

*కోదాడ టౌన్, జనవరి 20 ప్రభాతవార్త*

ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కంటి వెలుగు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శప్రాయంగా ఉందని ఆంధ్ర ప్రదేశ్‌లోని విశాఖపట్నంకు చెందిన కలె ల్లంపూడి ద్వారకానాథ్, విజయలక్ష్మి దంపతులు తెలిపారు. కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని కొమరబండ గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. 75 ఏళ్ల వయస్సు ఉన్న ద్వారకానాథ్ గత 10 సంవత్సరాల్లో ఎప్పుడూ కంటి పరీక్షలు చేయించుకోలేదని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు సందర్భంగా కంటి పరీక్షలు చేపించుకోవడంతో ఎడమ కన్ను సరిగ్గా కనిపించకపోవడంతో ఉన్న ఇబ్బందులు గుర్తించి సరైన మందులు, సూచనలు డాక్టర్లు చేశారని తెలిపారు. ఇప్పటికే రెండుసార్లు కంటి ఆపరేషన్లు చేపించుకున్న విజయలక్ష్మి స్థానిక ప్రభుత్వ వైద్యుల సూచనల మేరకు అవసరమైన మందులు తీసుకున్నారు. కంటి వెలుగు లాంటి మంచి కార్యక్రమంలో అవకాశం కల్పించినందుకు సీఎం కెసిఆర్, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావుకు వారు



ధన్యవాదాలు తెలిపారు. స్థానిక వార్డు కౌని ్సలర్ మామిడి పద్మావతి, బస్తీ దవాఖాన డాక్టర్ జ్యోత్స్నను సన్మానించారు. కార్యక్రమంలో మామిడి రామారావు, ఎఎన్ఎం నీరజ, వార్డు ఇంచార్జి జానిమియా, చలిగంటి నర్సయ్య, సంపెట రామయ్య, ఆశాలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

*కోదాడ రూరల్, జనవరి 20 ప్రభాతవార్త*

గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు సేవాలాల్ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 15ను సెలవు దినంగా ప్రకటించాలని కోరుతూ శుక్రవారం లంబాల హక్కుల పోరాట సమితి, గిరిజన ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో ఆర్డీవో కిషోర్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు సంఘ నాయకులు మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గ పరిధిలోని గిరిజన జనాభా సుమారు 30 వేల వరకు ఉందన్నారు. లంబాడీల కుల దైవ మైన సేవాలాల్ జయంతిని గిరిజనులు ఘనంగా నిర్వహించు కుంటున్నందున ఫిబ్రవరి 15ను సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు భూక్యా కోట్యా నాయక్, ఉపాధ్యక్షుడు బర్మావత్ రాజునాయక్, బానోతు నందులాల్, సర్పంచ్ బాణోతు బాలాజి, బర్మావత్ రఘు, గుగులోతు రామునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాట్ ఒలంపియాడ్‌లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

*కోదాడ రూరల్, జనవరి 20 ప్రభాతవార్త*



జాతీయ స్థాయిలో నాలెడ్జ్ అసెస్‌మెంట్ పరీక్ష(క్యాట్)లో శ్రీ చైతన్య రెసిడెన్షియల్ క్యాంపస్ విద్యా ర్థులు అధిక మొత్తంలో నగదు బహుమతితో పాటు మెడల్స్, సర్టిఫికెట్లు సాధించినట్లు ఈజీఎం మురళీకృష్ణ, ఆర్ఐ వెంకటయ్య, ప్రిన్సిపాల్ గోపాలస్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక విద్యార్థికి రూ. 3 వేలు, ఇద్దరు విద్యార్థులకు రూ. 2 వేలు, 22 మంది విద్యార్థులకు రూ. 1000 చొప్పున నగదు బహుమతితో పాటు సర్టిఫికెట్లు పొందినట్లు తెలిపారు. క్యాట్ ఒలంపియాడ్‌లో పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.

## మురుగు కాలువ నిర్వహణలో మున్సిపల్ అధికారుల వైఫల్యం

*కోదాడ టౌన్, జనవరి 20 ప్రభాతవార్త*



మున్సిపల్ పరిధిలోని మురుగు కాలువల నిర్వహణలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వహించడంతో పాటు వైఫల్యం చెందుతున్నారని పర్యావరణ పరిరక్షణ ఉద్యమకారుడు కొల్లు లక్ష్మీనారాయణ ఆరోపించారు. శుక్రవారం 21వ వార్డులో తన ఇంటి వద్ద గల మురుగు కాలువను శుభ్రం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువలను శుభ్రం చేసేందుకు మున్సిపాలిటీ పారిశుద్య కార్మికులు గత 3-4 నెలలుగా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయమై కౌన్సిలర్‌ను ప్రశ్నించగా సిబ్బంది కొరత ఉందని సమాధానం చెప్పారన్నారు. మున్సిపల్ అధికారులకు ఇంటి పన్నులు వసూలు చేయడంలో ఉన్న శ్రద్ద పారిశుద్య విషయంలో లేదన్నారు.

## మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

*నడిగూడెం, జనవరి 20 ప్రభాతవార్త*



తెల ంగాణ స్టేట్ మోడల్ స్కూల్స్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్‌ను శుక్రవారం మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్‌లో ఆవిష్కరించారు. ఈ స ంద ర్భంగా ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పులిపాటి క్రాంతికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే మోడల్ స్కూల్స్ టీచర్ల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను విడుదల చేయాలని కోరారు. దశాబ్ద కాలంగా బదిలీలు చేపట్టకపోవడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షరీఫ్, ఉపాధ్యాయులు జానీ, వీరబాబు, రామకృష్ణ, శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, లింగ రాజు, సంపత్, సుభాషిణి, జ్యోతి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న కంటి వెలుగు

*నడిగూడెం, జనవరి 20 ప్రభాతవార్త*



మండలంలో కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతుంది. శుక్రవారం వల్లాపురం గ్రామంలో కంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అవసరమున్న వారికి కళ్లద్దాలు ఇచ్చేందుకు ఎంపిక చేశారు. ఈ సందర ్భంగా కంటి వెలుగు పరిశీలకులు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ఎడిఎ వాసు మాట్లాడుతూ 100 రోజుల పాటు జరిగే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించు కోవాలన్నారు. ప్రభుత్వం మంచి లక్ష్యంతో కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి నందున ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు. మండలంలో నిర్ణయించిన షెడ్యూలు ప్రకారం కంటి వెలుగు శిబిరాలు కొన సాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు లక్ష్మీప్రసన్న, అనిత, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు బదిలీ అవకాశం ఇవ్వాలి

*నడిగూడెం, జనవరి 20 ప్రభాతవార్త*

317 జీవో కారణంగా గతేడాది ఇతర జిల్లాలకు బదిలీ అయిన ఉపాధ్యాయులకు త్వరలో నిర్వహించే బదిలీల్లో అవకాశం ఇవ్వాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. భిక్షం కోరారు. సదరు జీవో కారణంగా దూర ప్రాంతాలకు బదిలీ కావడంతో ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నా రన్నారు. రెండేళ్ల సర్వీస్ లేకున ్నప్పటికీ బదిలీకి ధరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలన్నారు. బదిలీలు, పదోన ్నతుల షెడ్యూలు ప్రకటించే లోపు విద్యాశాఖ మంత్రి నిర్ణయం తీసుకోవాలని కోరారు. గత కొంత కాలంగా కుటుంబాలకు దూరంగా ఉంటూ 317 జీవోపై బదిలీ అయిన ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అదే విధంగా మూడు విడతల కరువు భత్యాన్ని విడుదల చేయాలని కోరారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను ప్రకటించాలన్నారు.

## అనాధాశ్రమంలో అన్నదానం

*మునగాల, జనవరి 20 ప్రభాతవార్త*

మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ శివారులో గల ఇందిర అనాధాశ్రమంలో మండల పరిధిలోని ఆకుపాముల గ్రామానికి చెందిన పోలంపల్లి పాపారావు, రోహిణి దంపతుల కుమార్తె ఉదాంతిక పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం వృద్దులు, అనాధలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్‌గౌడ్, అలవాల నరేష్, కేశగాని రమేష్, పోలంపల్లి సతీష్, ఉపేందర్, దొంతగాని నవీన్, నాగరాజు, పోలంపల్లి కృష్ణ, సురగాని పరశురాం, సురగాని నరేష్, పోలంపల్లి మణి, తాళ్లపాక ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ గ్రామాల నూతన కమిటీల ఎన్నిక

**హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 20:**
పీసీసీ రేవంత్‌రెడ్డి పిలుపు, మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి పిలుపు మేరకు అనుముల మండల కాంగ్రెస్ పార్టీ గ్రామాల నూతన కమిటీలను మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి అధ్వర్యంలో గురువారం అనుముల మండలంలోని యాచారం, అన్నారం, ముక్కమాల గ్రామాల్లో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యాచారం అధ్యక్షులుగా కుందూరు వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాక్షులుగా షేక్ రజాక్, బైరు బిక్షం, ప్రధాన కార్యదర్శిగా కట్టెబోయిన లింగయ్య, కోశాధికారిగా యాచారం లింగయ్య, ప్రచార కార్యదర్శిగా షక్ర్ రజాక్, సంయుక్త కార్యదర్శిగా అనుముల వెంకన్న, లింగయ్య, అన్నారం అధ్యక్షులుగా సింగారపు మారయ్య, ఉపాధ్యక్షులుగా గోదాల కృష్ణారెడ్డి, జీవాజి లింగయ్య, ప్రధాన కార్యదర్శిగా కేసాని నర్సింహ, కోశాధికారిగా నిమ్మల వెఉంకటరెడ్డి, సంయుక్త కార్యదర్శిగా జిల్లా వెంకటయ్య, ముక్కమాల



అధ్యక్షులుగా కోలికి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాక్షులుగా పగడాల భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా రావులపాటి సురేష్, కోశాధికారి అనుముల శేఖర్, సంఉయుక్త కార్యదర్శిగా బైరి సైదులు, అదే విధంగా యూత్ కాంగ్రెస్ యాచారం అధ్యక్షులుగా శీలం శేఖర్, ఉపాధ్యా క్షుఏలుగా షేక్ షాద్‌పాషా, అనుముల కొండల్, ప్రధాన కార్యదర్శులుగా షేక్ హాసీఫ్, ప్రచార కార్యదర్శిగా కంచాని చిన్ననాగయ్య, కోశాధికారిగా కట్టెబోయిన రవీందర్, అన్నారం యూత్ అధ్యక్షులుగా కట్ట రాకేష్‌రెడ్డి, ఉపాధ్యా లుగా సింగారపు శేఖర్, బొమ్మ పాల కరుణాకర్, ప్రధాన కార్యదర్శిగా తాళ్ల వినోద్, కోశాధి కారిగా బొమ్మపాల కాశయ్య, తది తరులను ఎన్నుకొని నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్, కుందూరు రాజేందర్‌రెడ్డి, నకిరేకంటి సైదులు మాదిగ, గుర్రం అమ రేందర్‌రెడ్డి, యాచారం ఉపసర్పంచ్ కట్టబోయిన తిరులమ్మసత్తయ్య, కట్టెబోయిన మల్లేష్ యాదవన్; కట్ట సత్యనారాయణరెడ్డి, కట్ట వెంకట్‌రెడ్డి, కట్ట శేఖర్‌రెడ్డి, గోనే వెంకటేశ్వర్‌రావు, జూలకంటి మాధవరెడ్డి, యాచారం మహిళా అధ్యక్షురాలు అచ్చమ్మ, బూత్ కమిటీ కన్వీనర్లు శంకర్, అత్తర్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### గ్రామాల్లో మౌలిక వసతుల

## కల్పనకు కృషి చేయాలి

### - జనరల్ బాడీ సమావేశంలో ఎంపీపీ

**హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 20:**



అనుముల మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజల మౌలిక వసతులకు కృషి చేయాలని ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం అన్నారు. శుక్రవారంన అనుముల ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం వివిధ పథకాలను రూపొందించిందని వాటిని ప్రజలకు చేరేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని మంచినీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. ఈసందర్భంగా కొత్తపల్లి ఎంపీటీసీ ఉర్లగొండ వెంకటయ్య కొత్తపల్లి, పంగవానికుంట గ్రామాల్లో ప్రజలు వాడుకోవడానికి మరింత నీరు కావాలని కోరగా 15వ ఫైన్స్ కింద 3 లక్షల రూపాయలు మంజూరు చేయిస్తామని వాటితో అదనపు బోర్లు, పైపులైన్లు వేయించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జుప్రజా సమస్యలను ప్రస్తావించాల్సిన వలువురు ప్రజాప్రతినిధులు జనరల్‌బాడీ సమావేశానికి గైర్హాజరు కావడం గమనార్హం. సమావేశంలో ఎంపీడీవో గోళ్ల లక్ష్మి, వైస్ ఎంపీపీ మాలే అరుణసత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీలు వెంకటయ్య, రమేష్, యాదమ్మ, అధికారులు అర్‌డబ్ల్యుఎస్ ఏఈ సురేష్, ఏవో సంతోష్, పంచాయతీ రాజ్ ఏఈ సాయి, డాక్టర్ భరత్‌రెడ్డి, అర్.ఐ. శంకర్, ఏఈఎమ్ఈవో బాలునాయక్, ఏపీఎం కళావతి, ఏపీవో శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## దిశచట్టం క్రింద కేసు నమోదు చేయాలి: మాలమహానాడు

**త్రిపురారం, జనవరి 20 ప్రభాతవార్త**
మైనర్ బాలిక బొంత కావ్యపై అత్యాచారానికి పాల్పడి అమె మృతికి కారణమైన నిందితులపై దిశచట్టం క్రింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని మండల మాలమహానాడు అధ్యక్షుడు నర్సింహా డిమాండ్ చేశారు. స్థానికంగా శుక్రవారం అయన విలేకర్లతో మాట్లాడుతూ పిఎపల్లి మండలం అంగడిపేటకు చెందిన మృతురాలు సంక్రాంతి పండుగ నిమిత్తం తిరుమలగిరి పంచాయతీ పరిధిలోని వడ్డెరగూడెంలో అమె అమ్మమ్మ ఇంటికి వెళ్లితన తర్వాత సొంత గ్రామానికి వెళ్లె క్రమంలో బస్‌స్టేజి వద్ద దింపుతామని కారు ఎక్కించుకున్న నిందితులు వరికుప్పల నరేష్, దిలీప్, శివలు వారి వస్త్రాలయానికి తీసుకెళ్లి సామూహిక అత్యాచారం జరపడంతో తీవ్రరక్తస్రావమై అమె మృతి చెందిందన్నారు. మహిళలకు రక్షణ కల్పించడంలో విఫలమైన ప్రభుత్వాలు బాధిత కుటుంబాన్ని అదుకోవాలన్నారు. వారి వెంట మండల వెంకట్, లక్ష్మణ్, యాదగిరి, సురేష్, ఇజ్రాయిల్, క్రాంతికుమార్‌లున్నారు.

## విద్యార్థుల జీవితాలను వీధిపాలు చేస్తున్న ప్రభుత్వం

**త్రిపురారం, జనవరి 20 ప్రభాతవార్త**



రాష్ట్రంలోని భారాస ప్రభుత్వం విద్యార్థుల ఫీజురీయింబర్స్ మెంట్ సకాలంలో చెల్లించకపోవడంతో విద్యాసంస్థల వత్తిళ్ల తట్టుకోలేకవారు అత్మహత్యకు పాల్పడుతున్నారని బిజెపి వైఎం మండల అధ్యక్షులు పానుగోటి హరీష్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో ప్రభుత్వ విద్యార్థి వ్యతిరేక చర్యలను నిరసిస్తూ ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర రజకసెల్ కో-కన్వీనర్ అనుముల నవీన్‌కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు సమర్లపు నర్సింహ్మా, మెరుగు మహేష్, మహిళామోర్చ అధ్యక్షురాలు సోలేటి నవ్య, కొప్పు సోమయ్య, సింగం శంకర్, శ్రీకాంత్, నాగరాజు, వెంకట్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కంటివెలుగును పారదర్శకంగా నిర్వహించాలి

**త్రిపురారం, జనవరి 20 ప్రభాతవార్త**



అందత్వ రహిత తెలంగాణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు 2వ విడతను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా నిర్వహించాలని, కార్యక్రమ అమలు, నాణ్యతాప్రమాణాల జిల్లా అధికారి డాక్టర్ సుధీర్‌కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక రైతువేదిక, రాగడపలో కంటివెలుగు పరీక్ష శిబిరాలను జిల్లా ఉపవైద్య అరోగ్యశాఖాధికారి డాక్టర్ కేసా రవితో కలిసి సందర్శించిన అయన పరీక్షలు జరుగుతున్న తీరు, అక్కడి ఏర్పాట్లను పరిశీలించి రోగులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చూడాలన్నారు. త్రిపురారం-132, రాగడప-129మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు అయన తెలిపారు. అయన వెంట మండల వైద్యాధికారి డాక్టర్ అర్.శంకర్, నిర్వాహకులు, టీమ్ లీడర్లు తావునాయక్, లక్ష్మీనారాయణ, వైద్యులు ముబాసిరోద్దీన్, వైద్య అరోగ్య సిబ్బంది పుట్ట గోపాల్‌రెడ్డి, నూర్జహాన్, అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.శుక్రవారం 150మందికి కంటివెలుగు పరీక్షలు నిర్వహించి అర్హులైన వారికి అద్దాలు, మందులు అందజేసినట్లు డాక్టర్ ప్రియాంక, సుధీర్‌కుమార్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వెంకటయ్య, నర్సింహ, కవిత, ఎఎన్ఎంలు, అశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు షూ, సాక్స్‌ల పంపిణీ

**హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 20:**



అనుముల మండలం అన్నారం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గోన రామారావు జ్ఞాపకార్థం కుమారుడు పాఠశాల విద్యార్థులకు షూ, సాక్స్‌లను గురువారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ముచ్చర్ల శ్రీనయ్య మాట్లాడుతూ తండ్రి జ్ఞాపకార్థం విద్యార్థులందరికి ఉచితంగా షూ, సాక్స్‌లను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. జుప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బీద పిల్లలకు దాతలు ఈవిధంగా ముందుకు వచ్చి తమ దాతృత్వాన్ని చాటుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయకులు వెంకటేశం, ఉపాధ్యాయులు రమేష్, నరేష్, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సాఫ్ట్బాల్ పోటీలకు అకాంక్ష విద్యార్థుల ఎంపిక

**హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 20:**



ఈనెల 11వ తేదీన సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలంలో జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా సాఫ్ట్బాల్ పోటీల్లో హాలియాలోని అకాంక్ష పాఠశాలకు చెందిన విద్యార్థులు అర్.గణేష్ 10వ తరగతి, అర్.సునీల్‌లు ఉత్తమ ప్రతిభను కనబరిచి సీనియర్ పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 21 నుంచి 23వ తేదీ వరకు జయశంకర్ జిల్లా భూపాల్‌పల్లిలో జరిగే రాష్ట్ర స్థాయి సీనియర్ పోటీల్లో పాల్గొనున్నట్లు పాఠశాల యజామాన్యం పేర్కొన్నారు. ఈసందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మేడేపల్లి మెహనరావు, డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు, ప్రిన్సిపాల్ మోదాల రవీందర్, వైస్ ప్రిన్సిపాల్ కరీం, పీఈటీ అవుల చంద్రేశకర్, ఉపాధ్యాయులు అభినందించారు.

### అదార్ సీడింగ్ ప్రక్రియను

## వేగవంతం చేయాలి

**త్రిపురారం, జనవరి 20 ప్రభాతవార్త**



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనిచేసే కూలీలు జాబ్‌కార్డు తో అధార్‌కార్డును అనుసంధానం చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని ఎంపిడిఓ అలివేలుమంగమ్మ అన్నారు. శుక్రవారం స్థానికంగా అమె మాట్లాడుతూ జాబ్‌కార్డు కలిగి ఉపాధి హామీ కూలికి వెళ్లే కూలీలు కేంద్ర ప్రభుత్వం సవరించిన మార్గదర్శకాలకు అను గుణంగా అధార్ అనుసంధానం ముఖ్యమని, మండలంలో 12వేల జాబ్‌కార్డులను గాను ఇప్పటి వరకు సుమారు 6,500జాబ్‌కార్డులను అనుసంధానం చేసినట్లు తెలిపారు. మిగిలిన వాటిని ఈనెల 21లోగా పూర్తి చేయాలని ఉపాధిహామీ సిబ్బందిని అదేశించారు. వననర్సరీల్లో బ్యాగ్‌ఫిల్లింగ్ ప్రక్రియ 30 గ్రామపంచాయతీల్లో పూర్తి అయిందన్నారు. అమె వెంట ఎపిఒ సూరానాయక్, కలకొండ శివలున్నారు.

## రీసోర్స్ పర్సన్లకు వేతనాలు పెంచాలి

నేరేడుచర్లటౌన్ జనవరి 20 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం రిసోర్స్ పర స్నలకు వేతనాలు పెంచాలని బహుజన్ సమాజ్‌పార్టీ జిల్లా ఇంఛార్ జ రాపోలు నవీన్‌కుమార్ కోరారు. ఆయన శుక్రవారం నేరేడుచర్లలోని మున్సిపల్ కార్యాలయం ముందు రీసోర్స్ పర్సన్లను కలిసిన సందర్భంగా మాట్లాడుతూ రీసోర్స్‌పర్సన్లకు కేవలం రూ.6 వేలు, రోజుకు రూ.200లు వేతనం మాత్రమే ఇస్తూ అన్ని ప్రభుత్వ పథకాలను వారితో చేయిస్తున్నారని, చాలీ చాలని వేతనంతో పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, ఇంటి అద్దెలు, పిల్లల చదువులు, కరెంటు బిల్లులతో వారి జీవనం ఎలా గడుపుతారని ప్రశ్నించారు. ప్రభుత్వంఆర్పీల వేతనం పెంచకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి నాయకులు నర్సి ంహారావు, రామస్వామి, సయ్యద్ హుస్సేన్, అమరవరపు రమేష్, కర్రి సతీష్‌రెడ్డి, వాసా కరుణాకర్, తక్కెళ్లనాగా ర్జున, పోలె వెంకటేశ్వర్లు, బాలు తదితరులు పాల్గొనా న్నరు.

## పాఠశాలలకు ఆట వస్తువులు అందజేత


తిరుమలగిరి జనవరి 20 ప్రభాతవార్త



తిరుమలగిరి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొండ గ్రామంలో ఆ గ్రామానికి చెందిన పూర్వ విద్యా ర్థులు ఏసు ప్రవీణ్, కుంచు మధు తాము చదువుకున్న పాఠశాలకు రూ.5వేల విలువ గల ఆట వస్తువులను విద్యా ర్థులకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విదా ్యర్థులు బాగా చదువుకొని ఉన్నతస్థాయి కి ఎదగాలని ఆకాంక్షించారు. ఉన్న ఊరును, తమకు విద్యాబద్ధులు నేర్పించిన పాఠశాలను జీవితంలో ఎప్పుడు కూ డా మరువవమన్నారు. 7వ తరగతి విదా ్యర్థిని పోతరాజు మనోజ్ ప్రతిభను గుర్తించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధరావత్ వెంకటి, ఉపాధ్యాయులు రుబీనా, వాసుదేవమూర్తి,సైదు లు, ప్రవీణ్, రహీం, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం

నేరేడుచర్లరూరల్ జనవరి 20 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అనారోగ్యానికి గురైనవారికి అందిస్తున్న ఆర్థిక సహాయం పేదలకు వరం వంటిదని ఎంపిపి లక్కుమళ్ల జ్యోతిభిక్ష ం, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అరబండి సురేష్‌బాబు, అధికార ప్రతినిధి శ్రీనివాస్‌గౌడ్‌లు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. మండలంలోని కందులవారిగూడెం,దాచారం తదితర గ్రామాలకు చెందిన వారికి సిఎం సహాయనిధి చెక్కులను అందజేసిన సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి ప్రదాత, హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సహకారంతో పెద్దసంఖ్యలో సిఎం సహాయనిధిచెక్కులు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేముల ప్రియాంక, అనంతరెడ్డి, పలె ్లపంగు నాగరాజు, వసు ్కల సుదర్శన్, నందిపాటి హిందుజ, నందిపాటి గురవయ్య తదితరులు పాల్గొనా న్నరు.

# పెద్ద గట్టు(గొల్ల గట్టు) జాతర పోస్టర్ ఆవిష్కరణ

తిరుమలగిరి జనవరి 20 ప్రభాతవార్త



దురాజ్‌పల్లి జాతర సందర్భంగా తిరుమలగిరి యాదవ సంఘం ఆధ్వర్యంలో మహాయాత్ర పోస్టర్‌ను తిరుమలగిరి మండలకేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా యాదవసంఘం అధ్యక్షులు పయ్యావు ల వెంకన్న యాదవ్ మాట్లాడుతూ మహాయాత్ర నేటి నుండి దంతాలపల్లి, మద్దిరాల, నూతన్‌కల్ మీదుగా యాత్ర కొనసాగుతుందని, గొల్లగట్టు జాతరలో మొదటి ఘట్టం దేవరపెట్టె, చికిడాయలపాలెం నుండి తరలింపు మహాయా త్రలో ఒక భాగమని ఇట్టి యాత్రలో భక్తులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. దేవరపెట్టెలో యాదవులదేవుళ్లు, దేవతలు, యాదవ వీరులకు సంబంధించిన 33 విగ్రహాలు కలవని, ఈ దేవరపెట్టె విధానంలో జాతరలు,పండుగ లు ప్రారంభమయ్యాయన్నారు. యాదవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్య క్రమంలో యాదవ సంఘం నాయకులు కడెం మల్లయ ్య, లింగయ ్య, ఫణికెర యాదగిరి, గణేష్, బొబ్బని అంజయ్య, కడెం లింగయ్య, పులిగిళ్ల శ్యామ్, చిలుకల కోటిలింగం, గైగుళ్ల కొండయ్య, నలుబాల మల్లయ్య, రాతి పర మేష్, ఏల్పుల కిరణ్, యాదవ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లేగ దూడలు పంపిణీ

తిరుమలగిరి జనవరి 20 ప్రభాతవార్త



తిరుమలగిరి మండలంలోని వెలిశాల గ్రామపరిధిలో 20మంది రైతులకు శ్రీపోతన గోశాల ఆధ్వర్యంలో తెలంగాణగోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ చేతుల మీదుగా శుక్రవారం రైతులకు ఉచితంగా లేగ దూడలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహేష్ అగర్వాల్ మాట్లాడుతూ దేశానికి, రాష్ట్రానికి రైతు వెన్నెముకఅని వ్యవసాయ రంగంలో ఆదుకోవడం, భరోసా కల్పించడం కోసం పశు సంపదను అందిస్తున్నామని తెలిపారు. రైతులు గోవులను పెంచడం వలన వాటి నుండి వచ్చే పేడ, మూత్రం ద్వారా సేంద్రియ పద్ధతిలో పంటలు పండించి అధిక దిగుబడి పొందవచ ్చనా న్నరు. పెస్టిసైడ్ వాడటం వలన భూసారం దెబ్బతిని రానున్న భవిష్యత్ తరాలకు విషపూరితమైన నేలలు అందించినవారమవుతామన్నారు. జనగామ జిల్లా, ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లో, తెలంగాణ రాష్ట్రంలో అనేకచోట్ల రైతులకు ఉచితంగా ఈ లేగదూడలు పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు.ఈలేగదూడలను పెంచుకునే ఆసక్తి ఉన్న రైతులకు ఉచితంగా అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర ్గ సభ్యులు కమ్ములేకర అరవింద్, సూపరిండెంట్ దుర్గం రోజా, గో రక్షక సమితి ఏదుకొండ రామ్, మల్లయ్య, గోశాల ప్రతినిధులు ఎంలావుద్య, దేవేందర్, రైతులు, గ్రామస్థులు పాల్గొనా న్నరు.

## ఘనంగా శివపార్వతుల కళ్యాణ ఉత్సవం

మేళ్ళచెరువు జనవరి 20 ప్రభాతవార్త



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి వారి ఆలయంలో శుక్రవారం మాసశివరాత్రి సందర్భంగా శివపార్వతుల కళ్యాణ ఉత్స వ కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి. మహాగణపతి పూజలు, కలశారాధన, సమస్త దేవీ దేవతలకు ఆహ్వాన ఉత్స వం, మాంగల్యధారణ, తలం బ్రాలు, నీరాజనములు, హారతులు, భజనలు, పల్లకీసేవలు, అన్న ప్రసాద వితరణ, విశేష అర్చనలు, సాంస్కృతిక కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివ ధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సి ంహారెడ్డితోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సిసి టివి కెమెరాల ఏర్పాటుకు సహాయం అందజేత

హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 20 ప్రభాతవార్త



మండలం లోని శ్రీనివాస పురం గ్రామంలో సిసి టివి కెమెరాల ఏరా ్పటుకు కట్ట సత్య నారాయణ జ్ఞాపకార్థం వారి కుమారుడు కట్ట రవితేజ రూ.25వేలు ఎస్ఐ వెంకటరెడి ్డ ఆధ్వ ర్యంలో గ్రామపెద్దలకు అంద జేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా రైతు సమ న్వయ కమిటి డైరెక్టర్ చావ వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలి

నేరేడుచర్లటౌన్ జనవరి 20 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పున్నా నాగిని అనా న్నరు. కంటి వెలుగు కార్య క్రమంలో భాగంగా రెండవరోజు శుక్రవారం కంటి పరీక్షలు నిర ్వహించిన సందర్భంగా మాట్లాడుతూ ప్రతిరోజు 150 మందికి పరీక్షలు నిర్వహించి వారిలో అవసరమైన వారికి కళ్లద్దాలు ఉచితంగా అందజేస్తున్నామని, వందరోజుల కంటి వెలుగు కార్యక్రమంలో ప్రతి ఒక ్కరికి పరీక్షలు చేస్తామన్నారు. ఈ కార ్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, మేనేజర్ అశోక్‌రెడ్డి, ఆప్తమాలిస్ట్ నవ్య, వైద్య సిబ ్బంది శ్యాంసుందర్‌రెడ్డి, ఆశావర్కర్లు తదితరులు పాల్గొనా న్నరు.

## విద్యార్థులకు నగదు, ప్రోత్సాహక బహుమతి అందించిన అన్నపురెడ్డి కుటుంబం

నేరేడుచర్లరూరల్ జనవరి 20 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలంలోని దాచారం గ్రామంలో అన్నపురెడ్డి వీరారెడ్డి మెమోరియల్ జిల్లా ఉన్నత పాఠశాలలో 10వతరగతిలో ప్రతిభ కనబరిచిన విదా ్యర్థులకు రూ.20వేలను అన్నపురెడ్డి లక్ష్మారెడ్డి మనుమరాలు సర్వజ్ఞ ఫౌండేషన్‌పేరు మీద బహుమతిని అందజేశారు. దాచారం గ్రామంలో వారి సొంత స్థలంలో పాఠశాలను నిర్మాణం చేశారు. పేద విద్యార్థులకు ఆ కుటుంబం విద్యను అందుబాటులోకి తీసుకు వచ్చింది. ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డి నారాయణరెడ్డి, అన్నపురెడ్డి లక్ష్మారెడ్డి, లలిత ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హరిబాబు మృతి పట్ల పలువురు సంతాపం

**మృతదేహం వద్ద కన్నీంటిపర్యంతమైన ఎమ్మెల్యే భాస్కర్‌రావు**

**అవయదానంతో పలువురి జీవితాల్లో హరిబాబు**



*మిర్యాలగూడ క్రైం, జనవరి 20 ప్రభాతవార్త*

ఉన్నత విద్యావంతుడై ఉద్యోగవేట చేయకుండా సామాజిక స్పృహతో, అభ్యుదయ భావాలతో నేటి యువతకు అదర్శంగా నిలిచిన మాలోతు హరిబాబు(36) మృతి తీరనిలోటని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. ఈనెల 18న అధికరక్తపోటుతో అపస్మారకస్థితికి వెళ్లిన హరిబాబును మెరుగైన చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌కు తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందాడు. గ్రామాభివృద్ధిలో కీలకపాత్ర పోషించేందుకు రాజకీయాల్లోకి రావాలనుకున్న సంకల్పంతో ఉన్న హరిబాబు తమ సొంత గ్రామం మిర్యాలగూడ మండలం దుబ్బతండా ఎస్‌టి మహిళకు రిజర్వేషన్ కావడంతో తమ తల్లి మాలోతు అంజమ్మను స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నింపి భారీ మెజార్టీతో గెలిపించిన హరిబాబు మరణంతో గ్రామంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో విషాదచాయలు అలుముకున్నాయి. హరిబాబు మరణవార్త తెలుసుకున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మృతదేహాన్ని సందర్శించి అయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని కంటతడిపెట్టారు. మృతునికి భార్య మంగతో పాటు షణ్ముకసాయి, వేదిత్‌కుమారులున్నారు. హరిబాబును కడసారి చూసేందుకు మండలంలోని పలు గ్రామాలకు చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులతో పాటు ప్రజలు భారీ ఎత్తున తరలించి వచ్చి అయన మృతదేహాన్ని చూసి కన్నీటి పర్యంతమయ్యారు. రాష్ట్ర అగ్రోస్ అభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి ,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, రైతుబంధు జిల్లా సమితి అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్‌ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్‌ర్), తిర్మలగిరి(సాగర్)ఎంపిపి అంగోతు భగవాన్‌నాయక్, మండల సర్పంచులఫోరం అధ్యక్షులు బోగవెల్లి వెంకటరమణచౌదరి, బారెడ్డి అశోక్‌రెడ్డి, భాణావత్ లలితాసక్రునాయక్, ధారావత్ రామచంద్రునాయక్, శంకర్, బోగబోయిన రాజుయాదవ్, నాయకులు నూకల శ్రీనివాస్, రేణుబాబు, ఎఎంసి మాజీ చైర్మన్ చిట్టిబాబునాయక్, ఎంపిఓ వీరారెడ్డి, ఎఇ మౌనిక, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులున్నారు.

**అవయదానంతో పలువురి జీవితాల్లో హరిబాబు:**

ఉన్నత అశయాలతో ప్రజాజీవితంలో చెరగనిముద్ర వేసిన మృతుడు మాలోతు హరిబాబు తాను చనిపోతూ అవయదానంతో పలువురి జీవితాల్లో చిర్మరణీయుడుగా నిలిచాడు. అధికరక్తపోటుతో అపస్మారకస్థితికి వెళ్లి(బెయిన్‌డెడ్) అయిన మృతుడు హరిబాబు అశలను పదుగురిలో చూసుకునేందుకు పుట్టెడు దు:ఖంలో ఉన్న కుటుంబ సభ్యులు తమ బాధను దిగమింగుకొని తన కుమారుని ఇతరుల్లో చూసేందుకు అవయదానానికి ముందుకొచ్చారు. హైద్రాబాద్‌లో అయన చికిత్స పొందుతూ తుదిశ్వసవిడిచిన కిమ్స్ అసుపత్రి యాజమానానికి అవయదానాన్ని చేశారు.

## ఏఓను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంత్రికి వినతి



*మిర్యాలగూడ అర్బన్, జనవరి 20 ప్రభాతవార్త*

నల్లగొండ జిల్లా గిరిజన సంక్షేమశాఖ కార్యాలయంలో అవినీతికి పాల్పడుతున్న ఏఓను సస్పెండ్ చేయాలని శుక్రవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటి అధ్వర్యంలో గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యావతిరాథోడ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్‌లు మాటాల్లడుతూ నల్లగొండ గిరిజన సంక్షేమ కార్యాలయంలో ఏఓగా విధులు నిరవ్రహిస్తున్న ఎండి జాఫర్ అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారారని తక్షణమే అతనిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యావాలంటీర్ల నియామకంలో సీనియార్టీ పాటించకుండా డబ్బులు తీసుకొని తనకు నచ్చిన వారిని ఎంపిక చేసినట్లు అరోపించారు. మెస్ బిల్లుల చెల్లింపులో లక్షల్లో లంచాలు డిమాండ్ చేస్తున్న ఎఓపై తక్షణమే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో అందోళణలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయకార్యదర్శి కుర్రా సైదానాయక్, వీరన్న, ఉపేందర్, రవి, మంగ్తానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధికి విద్యార్థులే కీలకం: రతన్‌సింగ్‌నాయక్



*మిర్యాలగూడ క్రైం, జనవరి 20 ప్రభాతవార్త*

భారతీయ జనతా పార్టీ మిర్యాలగూడశాఖ అధ్వర్యంలో శుక్రవారం రెడ్డికాలనీలోని ప్రగతి పాఠశాలలో పరీక్ష పే చర్చలో భాగంగా దేశాభివృద్ధిలో ప్రధాని నరేంద్రమోదీ పాత్రపై వ్యాస రచన పోటీలు నిరవ్రహించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ కన్వీనర్ రతన్‌సింగ్‌నాయక్ మాటాల్లడుతూ దేశాభివృద్ధికి విద్యార్థులే కీలమని, బిజెపిపాలనలో ప్రధాని మోదీ చేపట్టిన అభివృద్ధి పనులపై విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి ఉండాలన్నారు. పరీక్షల పట్ల విద్యార్థులు భయం వీడాలన్న మోదీ సూచన మేరకు విద్యార్థులు సొంతంగా తమ అలోచనలు అవిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాలి రవీందర్‌రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రేపాల పురుషోత్తంరెడ్డి, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షులు సీతారాంరెడ్డి , పట్టణ కార్యదర్శి చిలుకూరి శ్యామ్ తుమ్మలపల్లి హన్మంతరెడ్డి నాగేశ్వర్‌రావు, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్లకు బిల్లులు మంజూరు చేయాలి

*వేములపల్లి, జనవరి 20 ప్రభాతవార్త:*



స్వచ్ఛభారత్ కార్యక్రమంలో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు వెంటనే బిల్లులను మంజూరు చేయాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి పాదూరు శశిధర్‌రెడ్డి అన్నారు. మరుగుదొడ్ల బిల్లులు మంజూరు చేయాలని కోరుతూ శుక్రవార మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఎదుట సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో స్వచ్ఛభారత్ స్వచ్ఛ తెలంగాణ పేరుతో ప్రతి ఒక్కరూ బహిరంగ ప్రదేశాలలో మలమూత్ర విసర్జన చేయకూడదని 100శాతం మరుగుదొడ్లు నిర్మించుకోవడం జరిగిందన్నారు. మరుగుదొడ్డి నిర్మాణానికి రూ.20వేలకు పైగా ఖర్చు అయిందని పనులు పూర్తిచేసి ఇప్పటికి రెండు సంవత్సరాలు గడిచినప్పటికి ప్రభుత్వం ఇచ్చే రూ.16వేలు ఇంత వరకూ మంజూరు ఇవ్వని దౌర్భాగ్యమైన స్థితిలో ప్రభుత్వాలు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు నిధులు మంజూరు చేయాలని ఎంపిడిఓ అజ్మీరాదేవికకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి వైస్ ఎంపీపీ పాదూరు గోవర్ధన, మాడ్గులపల్లి సీపీఎం పార్టీ మండల కార్యదర్శి రోండి శ్రీనివాస్, ఎంపిటిసి చల్లబోట్ల చైతన్య, రైతు సంఘం నాయకుడు పాల్వాయి రాంరెడ్డి, చల్లబోట్ల ప్రణీత్‌రెడ్డి, కోడిరెక్క వెంకన్న, మాదవి, ఎల్లయ్య, వినోద, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్‌ను పరామర్శించిన మంత్రి, ఎమ్మెల్యేలు

*మాడ్గులపల్లి, జనవరి 20 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర గిరిజన అభివృద్ధి సహకార సంస్థ ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ మాతృమూర్తి ఇస్లావత్ శివి నిర్యాణం కార్యక్రమం శుక్రవారం మాడ్గులపల్లి మండల కేంద్రంలోని పంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యావతి రాథోడ్, మిర్యాలగూడ, నాగార్జునసాగర్ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, నోముల భగత్ పాల్గొని శివి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాంచందర్‌నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ డెవలప్‌మెంట్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డితో పాటు రాష్ట్ర జిల్లా మండల ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌బిఆర్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం

*వేములపల్లి, జనవరి 20 ప్రభాతవార్త:*



మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు తనయుడు యువనేత నల్లమోతు సిద్దార్ధ నేతృత్వంలో ఎన్‌బిఆర్ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ కట్టా మల్లేష్‌గౌడ్ అన్నారు. మండలంలోని శెట్టిపాలెం గ్రామానికి చెందిన బంటు చంద్రయ్య అనారోగ్య సమస్యతో శుక్రవారం మృతి చెందడం జరిగింది. మృతుని అంత్యక్రియలకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బంధు మిత్రులకు కుటుంబ సభ్యులకు ఎన్‌బిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మజ్జిగపు పద్మసుదాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ కట్టా మట్టమ్మ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోపాలరావు, విక్రమ్‌కుమార్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో బీసీ బాలుర, బాలికల సంక్షేమ వసతి గృహాలను ఏర్పాటు చేయాలి

*పెద్దవూర, జనవరి 20 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో బీసీ బాలుర, బాలికల సంక్షేమ వసతి గృహాలు ఏర్పాటు చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రేపాకుల ఆంజనేయులుయాదవ్ అధికారులను కోరారు. ఈ మేరకు బీసీ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో తహాశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో సుమారు 400మంది బీసీ కులాలకు చెందిన నిరుపేద విద్యార్థులు చదువుకుంటున్నారని వీరికి హాస్టల్ సౌకర్యం లేకపోవడంతో నలభై కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తూ పాఠశాలలకు వస్తున్నారని, ఆర్థిక భారంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ యువజన సంఘం జిల్లా అధికార ప్రతినిధి బొడ్డు వెంకట్ రజక, బీసీ సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు ఒరోజు శ్రీనుచారి, యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి మేకల పవన్‌ముదిరాజ్, విద్యార్థి సంఘ మండలాధ్యక్షుడు మేకల శివయాదవ్ పాల్గొన్నారు.

## అమరుల ఆశయాలను సాధించాలి

**-మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**

*మాడ్గులపల్లి, జనవరి 20 ప్రభాతవార్త:*

అమరవీరుల ఆశయాలను సాధించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం మాడ్గులపల్లి మండలంలోని ఇందుగుల గ్రామంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి తండ్రి స్వాతంత్ర్య సమరయోధులు ముదిరెడ్డి లింగారెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరెడ్డి లింగారెడ్డి స్వాతంత్రోద్యమంలో తమవంతు పాత్ర పోషించి పేద ప్రజల కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిదన్నారు. తెలంగాణ రైతంగ ఉద్యమంలో సైతం లింగారెడ్డి ప్రధాన పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. నేటి కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై, రైతాంగ, కార్మిక సమస్యలపై అందరూ కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. అప్పుడే లింగారెడ్డి ఆశయాలను నిజంగా సాధించిన వారిమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రమావత్ దస్రునాయక్‌ను ముందస్తుగా పోలీస్‌స్టేషన్‌కు తరలింపు

*పెద్దవూర, జనవరి 20 ప్రభాతవార్త:*



ఎల్‌పిహెచ్‌ఎస్ ఆధ్వర్యంలో ప్రకటించిన ప్రగతి భవన్ ముట్టడిలో బాగంగా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ రమావత్ సక్రునాయక్, నాగార్జునసాగర్ నియోజకవర్గం ఎల్‌హెచ్‌పిఎస్ అధ్యక్షులు రమావత్ నాగేశ్వర్‌రావు, మండల నాయకులు దస్రునాయక్‌ను ముందస్తుగా అరెస్టు చేసి పెద్దవూర పోలీస్‌స్టేషన్‌కు తరలించడం జరిగింది. ఏఎస్ఐ రామూర్తి తెలిపారు.

## హరిత శుక్రవారం

*నల్లగొండ అర్బన్,20జనవరి,ప్రభాతవార్త:*



హరిత శుక్రవారం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.రాములు 35వార్డు ప్రజలు,మున్సిపల్ సిబ్బంది తో కలిసి రాఘవేంద్ర కాలనీలోని సాయిబాబా గుడి ప్రాంతంలో గల పట్టణ ప్రకృతివనంలో మొక్కలు నాటి, నీరు పోశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శుక్రవారం పట్టణ ప్రజలు మొక్కలకు పాదులు తీసి, నిటిని పోఇ సంరక్షించాలని,అదేవిదంగా కుండీలు , కూలర్లలో నీరు నిలువ ఉండకుండా చూసుకుని ఫ్రైడేని డ్రైడేగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో35వవార్డు కౌన్సిలర్ గుర్రం ధనలక్ష్మి, మున్సిపల్ డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్‌కుమార్, బి.వెంకన్న, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎస్. రవీందర్, హరితాహారం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం బహిరంగ సభ దేశానికే దిశానిర్ధేశంగా నిలిచింది

### మీడియా సమవేశంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

*నల్లగొండ ప్రతినిధి,20జనవరి, ప్రభాతవార్త:*

ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగిన బిఆర్‌ఎస్ పార్టీ భారీ బహిరంగ సభ మన దేశానికి దిశనిర్ధేశంగా నిలించిందని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. అవగాహన లేక ఆరోపణలు చేసేవారికి సభ సరైన సమాధానం చెప్పిందని పేర్కొన్నారు.ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్న కేంద్రంపై పోరరాటం మొదలైందని, వారికి అధికార యావ తప్ప మరొకటిలేదని ,ప్రభుత్వం సంస్థలను అమ్ముతూ ఉన్న కేంద్ర ప్రభుత్వానిది వ్యాపార దృక్పదమని అన్నారు. ఓట్లతో రాజకీయాలు చేయవద్దని, ఇప్పటివరకు గవర్నర్ 7బిల్లులను ఆమోదించకుండా పెండింగ్‌లో పెట్టారని , అసెంబ్లీలో ఆమోదం తెలిపిన బిలుల్లను ఆపడమేమిటని సుఖేందర్‌రెడ్డి ప్రశ్నించారు.బహిరంగ సభపై బిజెపి రాష్ట్రఅధ్యక్షుడి వ్యాఖ్యలను ఖండిస్తున్నామని,వారి మాటలు చిల్లర రాజకీయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు బిఆర్‌ఎస్ పార్టీ పనితీరు ముఖ్యమంత్రి పాలనపై సంతృప్తిగా ఉన్నారని రానున్న రోజుల్లో బిఆర్‌ఎస్ పార్టీదే భవిష్యత్ అని స్పష్టం చేశారు.




## విద్య,వైద్యంపై మండలస్థాయి సమావేశం

*నల్లగొండ ప్రతినిధి,20జనవరి,ప్రభాతవార్త:*

జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం స్థాయి సంఘం సమావేశం వివిద అంశాలపై జెడ్‌పి చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఆర్థిక , గ్రామీణ , వైద్యం,విద్య వ్యవసాయం ,పనుల పురగతిపై వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు,చింతపల్లి స్త్రీ,శిశు,సంక్షేమ శాఖ జిల్లాప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు కంకణాల ప్రవీణ, మునుగోడు కమిటి చైర్మన్ నారబోయిన స్వరూపారాణి చర్చించారు.ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర అగ్రో ఇండస్ట్రీస్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మన్‌గా నియామకమైన మిర్యాలగూడ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు తిప్పన విజయసింహారెడి జెడ్‌పి చైర్మన్ ఘనంగా సత్కరించి, శుభాభినందనలు తెలిపాఉ. ఈ సమావేశంలో ఉపాద్యాయ ఎమ్మెల్సీ అలుగుబెలిల్ల నర్సిరెడ్డి,డిప్యూటి సిఈవో కాంతమ్మ, జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు. ,

## పలు బాదిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

### పిల్లి రామరాజు యాదవ్

*నల్లగొండ అర్బన్,20జనవరి,ప్రభాతవార్త:*



నల్లగొండ పట్టణంలోని పలుకారణాలతో మతిచెందిన కుటుంబాలకు బిఆర్‌ఎస్ పాఈర్ట నల్లగొండటౌన్ ప్రెసిడెంట్,ఆర్‌కెఎస్ ఫౌండేషన్ చైర్మన్ , 8వ వార్డు కౌన్సిలర్ పిల్లిరామరాజు యాదవ్ శుక్రవవారం ఆర్థిక సహాయం అందజేశారు. చర్లపెల్లి 15వ వార్డుకు చెందిన ఆలె శ్రీనివాస్ కుటుంబానికి 10వేలు, మాన్యంచెల్క 24వ వార్డుకు చెందిన తవుడోజు సురేష్ కుటుంబానికి 10వేలు,బొట్టు గూడ 46వ వార్డుకు చెందిన మామిడి దీపక్ కుటుంబానికి 10వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. , ,

## వాసవీ క్లబ్ నూతన కార్యవర్గం ఎంపిక

*చిట్యాల,20జనవరి,ప్రభాతవార్త:*



వాసవీక్లబ్ లెజెండ్,వాసవీక్లబ్ వనిత నూతన కార్యవర్గ ఎన్నిక శుక్రవారం జరిగింది. వాసవీక్లబ్ లెజెండ్ అధ్యక్షునిగా పొద్దుటూరు శ్రీనివాసులు, కార్యదర్శిగా మేడ్చెట్టి ఉమాశంకర్, కోశాధికారిగా ఇమ్మడి వెంకటేశ్వర్లులను ఎన్నుకోగా, వాసవీక్లబ్ వనిత నూతన అధ్యక్షురాలిగా వనమా హైమా అరుంధతి, కార్యదర్శిగా వనమా మౌనిక, కోశాధికారిగా పోలా సరితలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి నల్లగొండ వాసవి క్లబ్ క్యాబినెట్ సెక్రటరీ వీరెల్లి సతీష్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు,ఆర్యవైశ్య మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కౌన్సిలర్ పందిరి గీత రమేష్, కనగకదుర్గ దేవాలయ చైర్మన్ ఫీలా సత్యనారాయణ, ఆర్యవైశ్య సంఘం మండలాధ్యక్షుడు తెరటుపల్లి హనుమంతు, పట్టణ అధ్యక్షుడు వాసా విద్యాసాగర్ ,తదితరులు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన వ్యవసాయ విస్తరణ అధికారి

*కేతేపల్లి,20జనవరి,ప్రభాతవార్త:*

కేతేపల్లి మండలంలోని ఇప్పలగూడెం గ్రామంలో యాసంగి వరి పొలాలను వ్యవసాయ విస్తరణ అధికారి వీరేష్ శుక్రవారం పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఎరువుల వాడకంలో తీసుకోవాల్సిన పద్దతులు, పంట దశను బట్టి 60:24:16కిలోల నత్రజని, భాస్వరం, పొటాష్ వాడాలని,నత్రజని ఎరువులను సిఫారసుమేరకే వినియోగించాలని సూచించారు.నత్రజని ఎరువులను 3 సమభాగాలుగా చేసి 1/3భాగం విత్తిన 15-20 రోజులకు, మిగతా రెండు భాగాలు పిలకదశలో, చిరుపొట్టు దశలో వేసుకోవాలని కంప్లెక్స్ ఎరువులను పైపాటుగా వాడరాదని, అదేవిదంగా కాండం తొలుచు పురుగు నివారణకు కారాప్ట్ హైడ్రోక్లోరైట్ 50ఎస్‌పి2 గ్రాముల మందును లీటరు నీటిలో కలిపి పిచికారిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో రైతులు వినోద్ , రామలింగయ్య, రాములు,జానయ్య, ఏఈవో వీరేష్, ఎంఏవో పురుషోత్తం పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులు తాళలేక దంపతులు బలవన్మరణం

*చిట్యాలరూరల్, జనవరి 20, ప్రభాతవార్త:*



ఆర్థిక ఇబ్బందులు తాళలేక క్రిమి సంహారక మందును తాగి బలవన్మరణానికి పాల్పడిన సంఘటన చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పిట్టంపల్లి గ్రామానికి చెందిన పసునూరి వెంకటేశ్వర్లుకు గత ముప్పై రెండేళ్ల క్రితం చిట్యాలకు చెందిన స్వరాజ్యంతో వివాహం జరిగింది. వీరికి కుమార్తె అనూష, కుమారుడు అవినాష్ ఉన్నారు. కాగా గత ఇరవై ఏళ్ల క్రితం వీరిని వదిలి తన భార్య చిన్నాన్న కూతురు వరుసకు మరదలైన దనలక్ష్మిని తీసుకుని హైదరాబాద్‌కు వెళ్లారు. నాటి నుండి వారిద్దరూ సహజీవనం చేస్తున్నారు. అప్పటికే ధనలక్ష్మి ఇద్దరు కుమారులు ఉన్నారు. మొదటి భార్య ఆ గ్రామంలోనే కిరాణ దుకాణం నిర్వహిస్తూ తన ఇద్దరు పిల్లలతో కలిసి ఉండేది. వెంకటేశ్వర్లు దనలక్ష్మితో కలిసి గత ఇరవై ఏళ్లుగా హైదరాబాద్‌లోని హస్తినాపూర్‌లో నివాసం ఉంటూ అక్కడ ఆయన కూడా కిరాణ దుకాణం నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. గత కొద్ది రోజులుగా వెంకటేశ్వర్లుకు వ్యాపారంలో నష్టాలు రావడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆ బాధలను తాళలేక ఆయన ధనలక్ష్మితో కలిసి గురువారం రాత్రి హైదరబాద్ నుండి వెలిమినేడు శివారులోని కొంటుగుట్ట సమీపంలోకి చేరుకున్నారు. తనతో పాటు వెంట తెచ్చుకున్న క్రిమి సంహారక ముందును శీతలపానియంలో కలుపుకుని తాగాడు. దీంతో వెంకటేశ్వర్లు అపస్మారక స్థితిలోకి వెళ్లి మృతి చెందగా, తీవ్ర అస్వస్తతకు గురైన దనలక్ష్మి బాధను భరించలేక రాత్రి 10:30 గంటల సమయంలో బంధువులకు ఫోన్ ద్వారా తాము ఆత్మహత్య చేసుకుంటున్నామని తెలిపారు. వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు, బందువులు, గ్రామస్తులు ఆ రాత్రి ఎంతసేపు వెతికినా వారి ఆచూకి లభించలేదు. దీంతో శుక్రవారం తెల్లవారుజామున మళ్లీ వెతుకుతుండగా ఉదయం 10 గంటల సమయంలో కొంటుగుట్ట సమీపంలో గ్రామస్తులు ఇద్దరి మృతదేహాలను గుర్తించారు. పోలీసులకు సమాచారం అందించగా సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు నమోదు చేసుకున్నారు. పోస్టుమార్ధం నిమిత్తం మృత దేహాలను నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని కుమారుడు అవినాష్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నకిరేకంటి ధర్మా తెలిపారు.

## మురుగు కాల్వల సమస్యలను పరిష్కరించాలి

*చిట్యాలరూరల్, జనవరి 20, ప్రభాతవార్త:*



నేరడలోని దళిత వాడల్లో నెలకొన్న మురుగునీటి కాల్వల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేస్ పార్టీ మండల కార్యదర్శి అరూరి శ్రీనులు డిమాండ్ చేశారు. మండలంలోని నేరడ గ్రామంలో నెలకొన్న పలు సమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత కాలనీలో ఇళ్ల ముందు మురుగునీరు నిల్వ ఉంటూ ఎలికట్టెకు వెళ్లే దారిలో పారుతుండడంతో దుర్వాసన వస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. మురికినీటి రైతులు పొలాలలోకి రానివ్వకుండా అడ్డుకట్టలు వేయడంతో ఆ నీటిలో పందులు, దోమలు స్వైరవీహారం చేస్తుడటంతో కాలనీవాసులు అనారోగ్యాల బారిన పడుతున్నారన్నారని తెలిపారు. ఈ సమస్యను గ్రామ ప్రజాప్రతినిధులతో పాటు ఎంఎల్‌ఏ దృష్టికి తీసుకుపోయినా పరిష్కారం చూపలేదని విమర్శించారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో గ్రామపంచాయితీ కార్యాలయం ఎదుట ఆంధోళనలు చేయావలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల నాయకులు ఐతరాజు నర్సింహా, కల్లూరి కుమారస్వామి, కందగట్ల గణేష్, మాజీ సర్పంచ్ వడేపల్లి ఎల్లయ్య, కందుల అనిత, సిహెచ్ నర్సింహాచారి, కల్లూరి శత్రజ్ఞ, ఐతరాజు, అంజయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు బిక్షం, శంకర్, యాదయ్య, మహేస్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి విద్యార్థులకు రాగిజావ

## అంబేద్కర్‌నగర్

### పాఠశాలలో దాతల దాతృత్వం

<u>*కట్టంగూర్, జనవరి 20 ప్రభాతవార్త*</u>

మండలకేంద్రంలోని అంబేద్కర్‌నగర్‌లోని ప్రాథమిక పాఠశాలకు చెందిన చిన్నారి విద్యార్థులకు పాఠశాలలో ఉదయం అల్పాహారంగా రాగిజావను అందజేస్తూ దాతలు తమ దాతృత్వాన్ని చాటుకుని ఆదర్శంగా నిలుస్తున్నారు. వివరాల్లోకి వెళితే మండలకేంద్రానికి కూతవేటుదూరంలో ఉన్న ప్రాథమిక పాఠశాలో మొత్తం విద్యార్థులు నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులే. ఆయా కుటుంబాల వారు నిత్యం కూలీ,నాలి చేస్తేనే పొట్టగడిచేది. అలాంటి తల్లిదండ్రులు తమ పిల్లలను ఉదయం పంపి తాము కూలీలకు పయనమవుతారు. మధ్యాహ్నం పాఠశాలలో ప్రభుత్వం మధ్యాహ్న భోజనం అందిస్తున్న విషయం విదితమే. దీంతో ఇట్టి పరిస్థితిని గమనించిన ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాయిని ఇందిరాదేవి ఎంతో చొరవతీసుకొని స్వయంగా డబ్బులను సమకూర్చడంతోపాటు



దాతల సహకారంతో రాగిజావను విద్యార్థులకు అల్పాహారంగా అందజేస్తూ ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తోంది ఈ పాఠశాల. శుక్రవారం ఆ పాఠశాలను మండల విద్యాధికారి మేక నాగయ్య పర్యవేక్షించారు. ఈసందర్భంగా విద్యార్థులకు అందుతున్న అల్పాహారం రాగిజావను చూసి ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులను, దాతలను అభినందించారు. అనంతరం ఎంఇఓ మాట్లాడుతూ పాఠశాలలో ఉదయం అల్పాహారంలో భాగంగా రాగి జావను విద్యార్థుల తల్లిదండ్రులు, సమాజ భాగస్వామ్యంతో అందించడమనేది సంతోషించే విషయమని, దీని ద్వారా విద్యార్థులలో శారీరక, మానసిక ఎదుగుదలకు ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. తద్వారా విద్యార్థులు విద్యాభ్యాసంలో చక్కగా పాల్గొంటారని, ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల హాజరుశాతం కూడా గణనీయంగా పెరుతుందని ఇందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిరాదేవిని, ఉపాధ్యాయులు శ్యామల రవికుమార్, నాగేశ్వరరావును, ఇతర వాలంటీర్లను, దాతలను ఎంఇఓ అభినందించారు. ఈ సందర్భంగా మేఢి శంకర్, మైనం సైదులు, మేడి వెంకన్న, పేరపాక రవి, మాతంగి నగేష్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాయిని ఇందిరాదేవి, ఉపాధ్యాయులు ఎం.నాగేశ్వరరావు, శ్యామల రవికుమార్, వాలంటీర్లు, పాఠశాల విద్యాకమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పరిమళించిన మానవత్వం

### టీచర్ మృతికి విద్యార్థుల కన్నీటి వీడ్కోలు

<u>*డిండి, జనవరి 20 ప్రభాతవార్త*</u>

విద్యాబుద్దులు నేర్పి, ప్రయోజకుల్ని చేసిన టీచర్‌కు కన్నీటి వీడ్కోలు పలికికారు శాంతిగూడెంనకు చెందిన విద్యార్థులు. వివరాల్లోకి వెళితే శాంతిగూడెం ఉపాధ్యాయురాలుగా అపాయింట్ అయిన నాటినుండి రిటైర్డ్‌అయ్యే వరకు శాంతిగూడెం గ్రామంలోనే పనిచేసి విద్యాబుద్దులు నేర్పిన టీచర్ కూరపాటి దానమ్మ మృతి చెందడం పట్ల గ్రామంలో తన నుండి విద్యాబుద్దులు నేర్చుకొని ప్రయోజకులైన ఆమె విద్యార్థులు శుక్రవారం శాంతిగూడెం గ్రామంలోనే టీచర్ కూరపాటి దానమ్మ అంత్యక్రియలను నిర్వహించారు. విద్యార్థులు నేర్పి ఎంతో మందిని తీర్చిదిద్ది ప్రయోజకులను చేసిన దానమ్మ అంతక్రియలను చేసే భాగ్యం కలగడం,రుణం తీసుకోవడం గర్వకారణంగా ఉందన్నారు. అంత్యక్రియలు చేసినవారిలో ఆమె విద్యార్థులు జిన్నింగ్ మిల్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతలపూడి భాస్కర్‌రెడ్డి,ఎంపీడీఓ చింతలపూడి కృష్ణారెడ్డి,సూపరేండెంట్ డానియల్,మేకల వెంకటేశ్వర్లు,ెఎలూరు వెంకటేశ్వర్‌రెడ్డి, కోలా పిచ్చయ్య, పుల్లారావు,అనుబోలు కృష్ణరెడ్డి, తోట చరణ్,దింతిరెడ్డి, పాతిమ అంత్యక్రియలు నిర్వహించగా శాంతిగూడెం ప్రజలందరూ, ఆమె పూర్వ విద్యార్థులు టీచర్‌కు చివరి సారిగా బాధతప్త హృదయాలతో కన్నీటి వీడ్కోలు పలికారు. పదవరోజు కార్యక్రమాన్ని సైతం ఆమె విద్యార్థులే శాంతిగూడెం చర్చిలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

## చిరుధాన్యాల పంటల సాగుపై అవగాహన

<u>*రాయపర్తి, జనవరి 20, ప్రభాతవార్త*</u>

రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో జిల్లా వ్యవసాయ శాఖ, జాతీయ ఆహార భద్రత మిషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం 2023లో భాగంగా రైతులకు చిరు ధాన్యాల పంటల సాగుపై అవగామన కల్పించారు. రైతుబంధు మండల అధ్యఓఉడు ఆకుల సురేందర్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా జిల్లా వ్యవసాయ అధికారి ఉషాదయాల్, ఎంపిపి జినుగు అనిమిరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిరుధాన్యాలు జొన్నలు, కొర్రలు, రాగులు, సజ్జలు, అరికెలు, స్వాములుల సాగులో రైతులు అధిక లాభాలు పొందవచ్చని అన్నారు. చిరుధాన్యాల సాగుకు పెట్టుబడి ఖర్చు తక్కువగా ఉంది లాభాలు అధికంగా వస్తాయని తెలిపారు. చిరుధ్యాలు సాగు చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణ, వాతావరణ కాలుష్యం లేకుండా ఉంటుంది. చిరుధాన్యాలు ముందుగా జొన్నలు, కొర్రలు, స్వాములు అరికలు అండ్ కోరలు ఊదలు విరివిగా సాగు చేయవచ్చును ఇవి 70 నుండి 120 రోజుల మధ్య పంట కాలం ఉంటుంది. కావున త్వరగా రైతుకు చేతికి ఆదాయం వస్తుందని అన్నారు. పంటలనే భీము భూములలో పనికిరాని ఖాళీగా నెలలోపు కూడా సాగు చేసుకోవచ్చు అని అన్నారు. ఫ్యాక్స్ చైర్మన్ కుందూరు కృషి విజ్ఞాన్ కేంద్రం మామునూర సైంటిస్టు రాజు, పాల్గొన్నారు.

## గోఆధారిత వ్యవసాయం లాభదాయకం

### - గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్

<u>*రాయపర్తి, జనవరి 20, ప్రభాతవార్త*</u>



గోఆధారిత వ్యవసాయం రైతులకు లాభదాయకమని తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవి అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ అన్నారు. మండ లంలోని జింకుంరాంతండాలో శ్రీశ్రీబాలాజీ గోశాల మండలంలో పదిమంది నిరుపేద రైతులకు ఉచితంగా 20 లేగదూడలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి రైతు వెన్నుముక లాంటివాడని వారిని అండగా ప్రతి ఒక్కరు నిలబడాలని అన్నారు. రైతులు గోవులను పెంచడం వల్ల వాటి నుండి వచ్చే పేడ, మూత్రం,తో సంప్దరీయ పద్దతిలో పంటలు పండించి అధిక దిగుబడులు పొందవచ్చని అన్నారు. రసాయనిక ఎరువులు, ఫెస్టిసైడ్స్ వాడడం వలన భూమి సారం దెబ్బతిని రానున్న భవిష్యత్ తరాలకు విషపూరితమైన నేలను అందించిన వారమవుతామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అనేక చోట్ల రైతులకు ఉచితంగా కోడెదూడలు పంపిణి చేస్తున్నామని ఇంకా మీ బంధువుల్లో గాని మీకు తెలిసిన రైతులకు గోవులు కావాలంటే మేము సహకరించడానికి సిద్దంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గోశాల ప్రదర్శన రాష్ట్ర అధ్యక్షుడు గుడిపెల్లి రాజేశ్వర్‌రావు, తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సబ్యుడు కములేకర అరవింద్, సూపర్డెంట్ దుర్గం రాజా, గోరక్ష సమితి ఏదుకొండ రామ్, గ్రామ సర్పంచ్ సుందర్‌నాయక్, కార్యదర్శి రాజశేఖర్, గోశాల ప్రతినిదులు లావుడ్య రవీందర్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

<u>*రాయపర్తి, జనవరి 20, ప్రభాతవార్త*</u>

వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, ఎంపిటిడివో జి.కిషన్‌లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫన జిల్లా అధ్యక్షుడు గుమ్మడిపెల్లి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు బందుకు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ముదురుకోల సతీష్‌కుమార్, మండల బాద్యులు సుధీర్, మచ్చ శ్రీనివాస్, కోడెం సురేందర్, సౌమిత్రి, పద్మావతి, లక్ష్మిన, ఫర్హాత్‌సుల్తానా, ఎంఆర్పీ , టిఆర్ఎస్ నాయకులు ఎలామంచి శ్రీనివాస్‌రెడ్డి, లెతాకుల యాదవరెడ్డి, కుందూరు యాదగిరిరెడ్డి, యాకయ్య పాల్గొన్నారు.

## కంటివెలుగులో 36మందికి కళ్లజోళ్ల పంపిణీ

<u>*కట్టంగూర్, జనవరి 20 ప్రభాతవార్త*</u>

కంటి వెలుగు కార్యక్రమంలో మండలకేంద్రమైన కట్టంగూర్‌తోపాటు, చెర్వుఅన్నారంలోని రెండు కేంద్రాల్లో శుక్రవారం 264మందికి కంటి పరీక్షలను నిర్వహించినట్లు మండల వైద్యాధికారిణి డాక్టర్ బి.శ్వేత వెల్లడించారు. ఈమేరకు ఆమె వివరాలను తెలుపుతూ కట్టంగూర్‌లో 147 మందికి పరీక్షలను నిర్వహించి అందులో అవసరం ఉన్న 25మందికి కళ్లజోళ్లను పంపిణీ చేశామని, చెర్వుఅన్నారంలో 117మందికి వైద్యపరీక్షలను నిర్వహించి 11మందికి ఉచితంగా కళ్లజోళ్లను అందజేసినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా డాక్టర్ విజ్ఞప్తి చేశారు.

## కందుకూరు జడ్పీస్కూల్ పేరు మార్చొద్దు

### జిల్లా కలెక్టర్‌కు గ్రామస్తుల వినతి

<u>*డిండి, జనవరి 20 ప్రభాతవార్త*</u>



డిండి మండలంలోని కందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శాంతిగూడెం గ్రామపంచాయతీలోకి మార్చొద్దని, కందుకూరు ఉన్నత పాఠశాలగానే ఉంచాలని కోరుతూ శుక్రవారం ఆ గ్రామానికి చెందిన పలువురు జిల్లా కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ విషయమై తాము జిల్లా కలెక్టరేట్‌తోపాటు, జిల్లా విద్యాశాఖాధికారులకు, స్థానిక ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌కు తాము వినతిపత్రాలను అందజేసినట్లు తెలిపారు. ఆ పాఠశాలలో 90శాతం మంది విద్యార్థులు తమ గ్రామానికి చెందినవారే విద్యనభ్యసిస్తారన్నారు. దీనిపై మరోమారు పరిశీలించి కందుకూరు జడ్పీ ఉన్నత పాఠశాల పేరును మార్చొద్దని ఆ ఆవినతిపత్రంలో కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆ గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

## బిజెవైఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

<u>*డిండి, జనవరి 20 ప్రభాతవార్త*</u>

తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ పాలన మొత్తం విద్యార్థులను అణచివేసే ధోరణితో నడుస్తుందని, నిత్యం రాజకీయాలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుతు విద్యార్థులను పట్టించుకోకుండా నిరుపేదలను విద్యకు దూరం చేస్తున్నారని ఆరోపిస్తూ శుక్రవారం బిజెవైఎం ఆధ్వర్యంలో డిండి మండలకేంద్రంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా పలువురు బిజెవైఎం నాయకులు మాట్లాడుతూ స్కాలర్ షిప్, ఫీజు రీయంబర్స్ మెంట్ రాక కాలేజీ యజమాన్యాలు విద్యార్థులను ముక్కుపిండి ఫీజులు వసూలు చేయడం, చెల్లించని విద్యార్థుల సర్టిఫికెట్లను ఆపుతున్న సందర్భంలో పేద విద్యార్థులు పై చదువులకు నోచుకోని దుస్థితి రాష్ట్రంలో కొనసాగుతుందని వాపోయారు.రాష్ట్రవ్యాప్తంగా విద్యావ్యవస్థ అంతా అస్తవ్యస్తంగా అవుతున్న తనకేం పట్టనట్టుగా ఉంటున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి విద్యార్థులకు న్యాయం చేసే విధంగా అడుగులు వేయాలని, లేని ఎడల మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిజెవైఎం డిండి మండలశాఖ అధ్యక్షులు మేళ్ల సాయికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ, డిండి మండల బిజెపి ఉపాధ్యక్షులు బొర్రా రాములు,ఎస్సీ మోర్చా నాయకులు మీసాల శ్రీనివాస్, ఏర్పుల రవి, గ్రామ శాఖ అధ్యక్షులు సోమిడి నాగరాజు, ఎర్ర కనకయ్య, దిండి మండల యువ మోర్చా కార్యవర్గ సబ్యులు జింకల రాకేష్ ముదిరాజ్, రెడ్డి ఆంజనేయులుముదిరాజ్,మేకల మహేష్ ముదిరాజ్ గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మట్టంపల్లి జనవరి 20 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు,కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మి నర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఎల్‌ఓసిని అందజేసిన ప్రభుత్వ విఫ్

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం దకోనాపూర్ బిఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పసుపుల నర్సింహులు కొద్దిరోజులుగా ఆరోగ్యం బాగాలేక నిమ్స్ హాస్పిటల్లో చికిత్స తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకుని శస్త్రచికిత్స అవసరమని వైద్యులు తెలియజేయడంతో పార్టీ కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకున్న ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి వెంటనే స్పందించి రూ.1లక్ష ఎల్‌ఓసిని మంజూరు చేయించి చెక్కును వారి కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పసుపుల కనకరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బద్దునాయక్, మాజీ ఎంపీటీసీ ఏషబోయిన రాజయ్య, చాడ కరుణాకర్‌రెడ్డి, పసుపుల కనకయ్య పాల్గొన్నారు.

## కేసీఆర్ కిట్‌ను అందించిన జెడ్పి చైర్మన్ సందీప్‌రెడ్డి

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని వేములకోండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆరూర్ ఉపకేంద్రంలో ప్రసూతి అయిన లిఖితకు కేసిఆర్ కిట్‌ను జడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సీహెచ్ జయమ్మ జనార్ధాన్‌రెడ్డి, డాక్టర్లు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌ఓసీ చెక్ అందించిన ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

వలిగొండ ప్రభాతవార్త:

మండలంలోని టేకులసోమారం గ్రామానికి చెందిన బింగి రాంచంద్రయ్య అనారోగ్యానికి గురియై ఆసుపత్రి పాలుకావడంతో వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరు అయిన రూ.1లక్ష చెక్కును స్థానిక శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి బాధితుని కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ పడమటి మమత నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాదా సీదాగా మండల సర్వసభ్య సమావేశం

చింతలపాలెం జనవరి 20 ప్రభాతవార్త



మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మండల సర్వస భ్య సమావేశం సాదాసీదాగా కొనసాగిం ది. ఈ సమావేశంలో ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు రికార్డులను చదివి వినిపించారు. అనంతరం ఎం పిపి మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామం అభివృద్ధికై ప్రభుత్వం నిధులను అందజేస్తుందని వాటిని దుర్విని యోగం కాకుండా గ్రామాలలో అభివృద్ధికై చర్యలు చేపట్టాలన్నారు. అంతేగాకుండా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంపై గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ కంటివెలుగు కార్యక్ర మంను విజయవంతం చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. మిషన్ భగీరథ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆ శా ఖ ఏఈకి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో గ్యామానాయక్ , తహసిల్దార్ వాజిద్‌అలీ, వైస్ ఎంపిపి పొల్నేడి శ్రీనివాసరావు, పంచాయితీ కార్యదర్శులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిజెపి నాయకులు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు పాముల ప్రవీణ్ అధ్యక్షత బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఏదుముల ఆంజనేయులు, ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ నరేంద్రనాయక్ ఆధ్వర్యంలో రాష్ట్ర బీజేవైఎం కమిటీ పిలుపుమేరకు మండల కేంద్రంలో రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఫీజు రియింబర్స్మెంట్, స్కాలర్షిపు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను శుక్రవారం దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బిజెపి రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో సుమారు 1200 మంది విద్యార్థుల బలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థని పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని, ఇటీవల విద్యార్థుల బస్ ఛార్జీలు పెంచడం కళాశాలలో మౌలిక వసతులు అందించటంలో పూర్తిగా విఫలమైందని, సుమారు 18 లక్షల విద్యార్థుల కనీస ఫీజు రీయంబర్స్మెంట్ కూడా ఇవ్వలేకపోయిందని, ఈ తొమ్మిదేళ్ల పాలనలో నూతనంగా ఒక్క కళాశాల గాని, పాఠశాలలు నిర్మించలేదు కానీ వీధికొక బెల్టు షాపు, మండలానికి వైన్సులు, జిల్లా మొత్తం బార్లు, రెస్టారెంట్స్ విరివిగా ఏర్పాటు చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీనారాయణగౌడ్, జిల్లా అదికార ప్రతినిధి డొంకన రాజుగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బోరెడ్డి పురుషోత్తంరెడ్డి, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రాగుల శేఖర్, నరసింహనాయక్, మండల ప్రధాన కార్యదర్శులు మేకల పాండు, ప్రవీణ్ ముఖ్య నాయకులు జక్కుల వెంకటేశం, గోనె కృష్ణ, శత్రునాయక్, గట్టు శ్రీకాంత్, రమేష్, భాస్కర్, రవి, భాను సాయి, మహేష్, గొర్ల రామచంద్రం, ఆకుల శ్రీను పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల భవనాన్ని కూల్చవద్దు

వలిగొండ ప్రభాతవార్త:

మండలంలోని అక్కంపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల భవనాన్ని కూల్చి, నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం చేయడానికి నిర్ణయించగా, గ్రామ ప్రజలు తమ పిల్లలు చదువుకు నోచుకోరని, భవనం కూల్చడం విరమించుకుని తమ పిల్లల చదువులకు సహకరించాలని కోరుతూ గ్రామప్రజలు మండల అభివృద్ధి అధికారి లెంకల గీతారెడ్డికి వినతిపత్రం అందించారు.

## డిప్యూటి డిఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీ

హుజూర్‌నగర్ జనవరి 20 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ 4వ వార్డులో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని డిప్యూటి డిఎంహెచ్‌వో డాక్టర్ ఎండి.నిరంజన్‌ఆకస్మికంగా పరిశీలించారు. కంటి వెలుగు శిబిరాలలో వైద్యులు ప్రజలు ఇబ్బంది పడకుండా అన్నివిదాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కంటి వెలుగు శిబిరానికి వచ్చిన లబ్దిదారులను సమస్యలు అడిగి తెలుసుకొని ఏర్పాట్ల పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా.పుష్పలత, కా ్యంప్ సూపర్‌వైజర్ ఇంది రాల రామకృష్ణ, డాక్టర్ సుష్మ, విజయలక్ష్మి, మల్లిక, శివ, ఆశా కార్యకర్తలు పాల్గొనా ్నరు.

## టిఎస్‌ఎస్‌పిడిసిఎల్ అధికారులతో ప్రభుత్వ విఫ్ సమీక్ష సమావేశం

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల రైతు వేదిక భవనంలో ఆలేరు నియోజకవర్గ టిఎస్‌ఎస్‌పీడీసీఎల్ అధికారులతో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ గొంగడి సునీత మహేందర్‌రెడ్డి సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మిషన్ కాకతీయ, చెక్‌డ్యాంలు నిర్మించుకోవడం వలన సకాలంలో వర్షపాతం నమోదు కావడం వలన భూగర్భ జలాలు పెరగడం జరిగిందని, దానివలన పవర్ సప్లై ఓవర్ లోడ్ పెరగడం జరిగిందని, దానికి అనుగుణంగా సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోయిన వెంటనే అదే రోజు బింగించేటట్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫిబ్రవరిలో పవర్ డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. కావున సమస్యను అధిగమించేందుకు తగు యాక్షన్ ప్లాన్ చేయవలసిందిగా తెలియజేశారు. బోర్లలో నీరు పుష్కలంగా బడడం వలన రైతులు మోటార్ హెచ్‌పిలు పెంచడం వలన ఓవర్‌లోడ్ సమస్యలు వస్తున్నాయని అధికారులు తెలియజేశారు. నూతన సబ్ స్టేషన్‌లు నిర్మాణం కొరకు రాజపేట మండలం, దూది వెంకటపురం, యాదగిరిగుట్ట మండలము, మాసాయి పేట గ్రామములో బొమ్మల రామారం మండలంలో నాగినేనిపల్లి గ్రామములో స్థలాలు సేకరించడం జరిగిందని త్వరలోనే మంజూరు అవుతాయని ప్రభుత్వ విఫ్ తెలియజేశారు. కస్స్టమర్లతో మర్యాదగా ప్రవర్తించాలని వారికి సమస్యను విషాదీకరించి పరిష్కరించాలని అధికారులను కోరారు. నాణ్యమైన విద్యుత్ ఇవ్వడములో అందరు సజకరించి నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు పరిష్కరించమని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్ మలికార్జున్, ఏడీఈలు సూర్య, ఆనంద్‌రెడ్డి, బాలు, కృష్ణయ్య, ఏఈలు సాయిదీప్, ప్రభాకర్‌రెడ్డి, బిక్షపతి, శ్రీనివాస్, సురేందర్‌నాయుడు, వెంకటేష్, నర్సింహ, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

వలిగొండ ప్రభాతవార్త:



కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామప్రజలు సద్వినియోగం చేసుకో వాలని, కంటివెలుగు ప్రొగ్రాం వైద్యాధికారి మలి ్లకార్జున్ రావు, కంటి వెలుగు ప్రొగ్రాం అధికారి సుమన్‌కళ్యాణ్‌లు అన్నారు. మండలంలోని దాసిరెడ్డిగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు క్యాంపును సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రజలకు, వృద్ధులకు ఇంటి వద్దకు వెళ్లి వైద్య సిబ్బంది కంటి వెలుగుపై అవగాహన కల్పించి మెరుగైన కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలు, మందులు పంపిణీ చేయాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోమిరేల్లి సరిత సంజీవరెడ్డి, వైద్యులు రమేష్, నయిమోద్దిన్, తెజస్విని, సూపర్‌వైజర్ సువర్ణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టుకు నిత్యావసర సరుకులు పంపిణీ

కనగల్, జనవరి 20 (ప్రభాతవార్త)

వెన్నుపూస నొప్పితో బాధపడుతూ సర్జరీ చేసుకుని విశ్రాంతి తీసు కుంటున్న వీడియో జర్నలిస్టు నగేష్‌కు శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం, పప్పు, నూనెతో పాటు ఇతర నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు కంబాల శివలీల మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరినీ ఆదుకోవడమే జనయేత్రి ఫౌండేషన్ లక్ష్యం అని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సలహాదారులు జాజాల కృష్ణ, కార్యవర్గ సభ్యులు దాసోజు కృష్ణమాచారి, పగడాల దశరథ, బూరెల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్‌ను మార్చాలని ఐఎస్‌వో ఆధ్వర్యంలో రాస్తారోకో

మునుగోడు, జనవరి 20 (ప్రభాతవార్త)



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేయనున్న బస్టాండ్‌ను మరొక చోటుకు మార్చాలని డిమాండ్ చేస్తూ ఇండిపెండెన్స్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. ఐఎస్‌వో రాష్ట్ర అధ్యక్షుడు పందుల రవితేజ, నియోజకవర్గ ఇంచార్జ్ పులకరం శివలు మాట్లాడుతూ రాబోయే కాలంలో అక్కడున్న బస్టాండ్ పోకిరీలకు అడ్డాగా మారి విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులకు గురవుతారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు రాపోలు నరేష్‌కుమార్, కార్యదర్శి కొండపల్లి శ్రీరామ్, హరీష్, వంశీ, ఎండి నవీద్, మచ్చ గిరి, శివ ఠాగూర్, కిరణ్, మనోజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ సర్వసభ్య సమావేశం

నల్లగొండ(ప్రతినిధి,20జనవరి,(ప్రభాతవార్త):



జిల్లా గ్రంథాలయ సంస్థ నల్లగొండ సర్వసభ్య సమావేశం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో 2023-24 సంవత్సరానికి గాను 6కోట్ల 66లక్షల బడ్జెట్ అంచనాలు ఆమోదించారు. భవన నిర్మాణాలు , స్వీపర్ చార్జీల పెంపు విషయం చర్చించి ఆమోదించారు. ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు డిపిఆర్‌వో శ్రీనివాస్, వయోజనవిద్య శాఖ కార్యలయ అధికారి నరసింహారెడ్డి, డిఇవో సెక్టోరియల్ అధికారి రాంచందర్, డివిజనల్ పంచాయితీ అధికారి లక్ష్మీనారాయణ, జిల్లా గ్రంథాల సంస్థ కార్యదర్శి బాలమ్మ , కార్యాలయ సిబ్బంది నరసింహారెడ్డి, రాజేష్, శ్రావణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## థాక్రేను కలిసిన దైద రవీందర్

చిట్యాల20జనవరి, (ప్రభాతవార్త):



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాణిక్‌రావు థాక్రేను శుక్రవారం గాంధీభవన్‌లో నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్ మర్యాద పూర్వకంగా కలిశారు. భువనగిరి ఎంపి కోమటి రెడ్డి వెంకటరెడ్డితో కలిసి గాంధీభవన్‌కు వెళ్లిన ఆయ న థాక్రేకు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సన్మానించారు.

# గ్రామాల అభివృద్దే లక్ష్యంగా నిరంతరం కృషి : ఎమ్మెల్యే కూసుకుంట్ల

చౌటుప్పల్, జనవరి 20 (ప్రభాతవార్త)



గ్రామాల అభివృద్దే లక్ష్యంగా నిరంతరం పాటుపడుతున్నట్లు మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆయన శుక్రవారం శ్రీకారం చుట్టారు. చిన్నకొండూరులో రూ.25 లక్షలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్లు, మురికి కాల్వల నిర్మాణాల పనులను ప్రారంభించారు. అదే విధంగా పెద్దకొండూరు, జైకేసారం, నేలపట్ల, మందోళ్లగూడెం, చింతలగూడెం గ్రామాల్లో చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాల నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమాల్లో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, సర్పంచులు బక్క స్వప్న శ్రీనాథ్, కాయితి రమేష్‌గౌడ్, వేణు,సైదులు, బూర్గు చంద్రకళ కృష్ణారెడ్డి, ఆవుల రేణుక, ఆయా గ్రామాల ఉప సర్పంచులు, ఎంపిటిసిలు తడక పారిజాత మోహన్, వెంకటేశం, బద్దం కొండల్‌రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు నిరంజన్‌గౌడ్, ఢిల్లీ మాధవరెడ్డి టిఆర్ఎస్ నాయకులు జెజె.రెడ్డి, ఆయా గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యువత అన్ని రంగాల్లో రాణించాలి : బొక్క జైపాల్‌రెడ్డి


బీబీనగర్, జనవరి 20 (ప్రభాతవార్త)




యువత విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని రైతు బంధు సమితి మండల కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా అన్నంపట్ల గ్రామంలో నిర్వహించిన ఎపిఎల్-3 క్రికెట్ టోర్నమెంట్స్‌లో విజేతలకు శుక్రవారం బహుమతి ప్రధానోత్సవం నిర్వహించగా ముఖ్య అతిధిగా హాజరై విజేతలకు జైపాల్‌రెడ్డి సొంత నిధులతో సమకూర్చిన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసికంగా ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం కోసం దోహదపడుతాయన్నారు. ఇలాంటి గ్రామ స్థాయి క్రీడలతో యువత ఐక్యత ఉండేందుకు దోహదపడుతాయన్నారు. క్రికెట్ టోర్నమెంట్స్‌ను నిర్వహించిన నిర్వాహకులను ఆయన అభినందించారు. యువతకు నిరంతరం అందుబాటులో ఉంటానన్నారు. మొదటి బహుమతిగా రూ.10 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.5 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కందాడి బాల్‌రెడ్డి, పర్వతం కృష్ణ, కందాడి దేవేందర్‌రెడ్డి, ఏర్పుల శ్రీశైలం, కసగోని ఆంజనేయులుగౌడ్, కందాడి రాజిరెడ్డి, పర్వతం ఆనంద్, పర్వతం పెద్ద శ్రీశైలం, పర్వతం రంజిత్‌కుమార్, క్రీడాకారులు తదితరులున్నారు.

## సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేయాలి : జెడ్పీ సిఇఓ కృష్ణారెడ్డి

సంస్థాన్‌నారాయణపురం, జనవరి 20 (ప్రభాతవార్త)



ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేయాలని జెడ్పీ సిఇఓ సిహెచ్.కృష్ణారెడ్డి అన్నారు. నారాయణపురం మండలం కొత్తగూడెంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఆయన శుక్రవారం సందర్శించి పరిశీలించారు. గ్రామ సర్పంచు దోనూరి సుశీలతో కలిసి పనులను పరిశీలించారు. అనతరం చేపట్టిన పనులను యాప్‌లో అప్‌లోడ్ చేశారు. పాఠశాలను సందర్శించి విద్యార్థుల ప్రతిభను, రికార్డులను పరిశీలించారు. అనంతరం నారాయణపురంలోని ఎంపిడిఒ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. 2020-2021, 2021-2022 సం.రాలకు చెందిన కార్యాలయ రికార్డులను తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్, ఎంపిడిఒ రాములు, జిల్లా పరిషత్ సూపరిండెంట్ సుధాకర్‌చారి, మండల పరిషత్ సూపరిండెంట్ కె.శ్రీనివాస రెడ్డి, కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు.

## హుజూర్‌నగర్ వాసికి డాక్టరేట్

హుజూర్‌నగర్ జనవరి 20 (ప్రభాతవార్త)



పట్టణంలోని సాయి ప్రభాత్ కాలనీ 22వ వార్డుకు చెందిన సింగారపు పద్మ తండ్రి సైదులు ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. యూనివర్సిటీ ప్రొఫెసర్ వి.మీనాకుమారి పర్యవేక్షణలో ప్రాచీన భారతీయ చరిత్ర సంస్కృతి పురావస్తు శాస్త్ర విభాగంలో హైదరాబాద్‌లోని హిందు దేవాలయాలపై చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పద్మ శుక్రవారం పత్రిక ప్రకటనలో తెలిపారు.

## అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

దామరచర్ల జనవరి 20 (ప్రభాతవార్త)



ముందస్తు అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని లంబాడీ హక్కుల పోరాట సమితి నియోజకవర్గ అధ్యక్షులుకడావత్ నాగునాయక్ అన్నారు. శుక్రవారం గిరిజన సంఘాల ఆధ్వర్యంలో సేవాలాల్ జయంతి వేడుకలకు సెలవు దినం ప్రకటించాలన్న డిమాండ్‌తో చేపట్టిన ప్రగతిభవన్ ముట్టడి కార్యక్రమానికి వెళ్లేందుకు సిద్ధమైన తమను అర్ధరాత్రి వేళ పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించడం దారుణమన్నారు. ప్రజాస్వామ్యంలో తమ డిమాండ్ల సాధన కోసం చేపట్టే ఉద్యమాలను పోలీసులతో అణిచివేయడం దారుణమన్నారు. గిరిజనులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లు నెరవేరేంత వరకు ఉద్యమాలను కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, సురేష్, ఆనంద్, నాగేశ్వరరావు, వినోద్, నాగు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన సిపిఎం వార్డు సభ్యుడు సుందర్

చౌటుప్పల్, జనవరి 20 (ప్రభాతవార్త)



బిఆర్ఎస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్శితులౌతున్నారని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. పంతంగి గ్రామానికి చెందిన 11వ వార్డు సభ్యులు కాకి సుందరయ్య, దిండు శ్రీకాంత్, బోయ శ్రీను, నేరడి సాయికుమార్‌లు శుక్రవారం ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సుందరయ్య మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలతోనే తాను ఆ పార్టీలో చేరానన్నారు. మునుగోడు ఉప ఎన్నికల తర్వాత ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలతో మునుగోడు అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందన్నారు.

## ఆలయ పునర్నిర్మాణానికి, అభివృద్ధికి విరివిగా విరాళాలు

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణ పరిధిలోని శ్రీ చెన్నకేశవ స్వామి పురాతన ఆలయం శిథిలావస్థలో పూజలు లేకుండా ఉన్నప్పటికి, అట్టి ఆలయాన్ని ఆగస్టు 21 తారీఖున నూతన ఆలయానికి భూమి పూజ నిర్వహించి శ్రీ లక్ష్మి చెన్నకేశవ ఆలయాన్ని పునర్నిర్మాణం చేపట్టి ఈనెల 22 ఆదివారం యాగశాల ప్రవేశం, 23 సోమవారం జలవాస్యం, ధాన్యవాసం, 24 మంగళవారం రోజున విగ్ర, ద్వారపాలక, ధ్వజస్థంభం, గోపురం పైన శిఖరం, ప్రతిష్ట కార్యక్రమం మంగళవారం మధ్యాహ్నం స్వామివారి కళ్యాణం, మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమం, సాయంత్రం స్వామి వారి ఊరేగింపు వివిధ రకాల కార్యక్రమాలు దృష్టిలో పెట్టుకుని దేవాలయం అభివృద్ధి కోసం దాతలు ముందుకు వచ్చి విరివిగా విరాళాలు అందించడం చాలా సంతోషంగా ఉందని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆకుల రాజేందర్ అన్నారు. ముక్క జయంతి - జితేందర్ (వెంకటేశ్వర స్వామి ఆలయం) రూ. 15116, పోరెడ్డి రమాదేవి - కోమాల్ రెడ్డి రూ. 10116, కొక్కుల జ్యోతిరాణి సత్యనారాయణ రూ. 10116, పురం సుకన్య వైకుంఠం రూ. 10116, చిదురాల జ్యోతి భాస్కర్ రూ. 5116, దోమకుంట్ల అనిత రమేష్ రూ. 5116, సత్య వెంకట బహుళార్ రూ. 5116, రాందేవ్ బాబా (బ్యాంగిల్స్) శ్రీ కృష్ణ స్టీలు హోమ్ నీడ్స్ తదితరులు విరాళాలు ఇచ్చి ప్రతిష్ట కార్యక్రమానికి సహకరించిన దాతలకు వారి కుటుంబ సభ్యులకు శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, ఆలయ ప్రతిష్ట కార్యక్రమానికి అందరూ హాజరు కావాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కోరారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నాగుర్ల వెంకటేశ్వర్లు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామానికి చెందిన మార్చినపల్లి శ్రీనివాస్ మామ కరట్లపల్లి నాగేశ్వర్ రావు ఇటీవల మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమీషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బలేరావు మనోహార్ రావు, జెండా రాజేష్, గుండెకారి రంగారావు, జిల్లా అధ్యక్షులు ఇంగిలే రామారావు, ప్రభాకర్ రావు, సర్పంచ్ మహేందర్, నాగేశ్వర్ రావు, కిషన్ రావు, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వాములకు సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణానికి చెందిన గురుస్వామి దగ్గుల నర్సయ్య ఆధ్వర్యంలో 46మంది అయ్యప్పస్వాములు ఈ నెల 7వ తేదిన శబరిమల యాత్రకు బయలుదేరి అయ్యప్పస్వామిని దర్శించుకొని 18వ తేదిన కోరుట్ల చేరుకున్నారు. కాగా గురుస్వామి నర్సయ్య 25వ సారి దీక్ష సందర్భంగా శబరిమలకు వెళ్లి వచ్చిన 25మంది కన్నెస్వాములను, 21మంది స్వాములను ఘనంగా సన్మానించారు. రానున్న రోజుల్లో ప్రతియేడు శబరిమల యాత్రకు బస్సు యాత్ర ద్వారా స్వాములను తీసుకుపోవడం జరుగుతుందని నర్సయ్య తెలిపారు.

## అల్గునూర్‌లో తొలిపొద్దు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

రాష్ట్ర సాంస్కృతిక సారథి, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ శుక్రవారం తొలిపొద్దు కార్యక్రమం చేపట్టారు. కరీంనగర్



కార్పొరేషన్ 8వ డివిజన్ పరిధిలోని అల్గునూర్‌లో వేకువజామున పర్యటించారు. వీధివీధికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. కొన్ని సమస్యలు అక్కడికక్కడ పరిష్కరించారు. కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందించారు. సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## సొంత గూటికి చేరిన జమ్మికుంట కాంగ్రెస్ నాయకులు


జమ్మికుంట, ప్రభాత వార్త:



హుజురాబాద్ నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు తిరిగి మళ్ళీ స్వంత గూటికి చేరారు. ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బల్మూరి వెంకట్ ఆధ్వర్యంలో శుక్రవారం టిపిసిసి అధ్యక్షులు అనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో కసుబోజుల వెంకన్న, ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, ఆకినపల్లి మహేందర్, ఎండి. సాదిక్, సలీం, కక్కెర్ల సమ్మయ్య, ఎగ్గని శ్రీనివాస్, సుంకరి రమేష్, పందిళ్ళ శంకర్, చిన్నింటి నాగేంద్ర, గొట్టె ప్రభుదాస్, చిలువేరు రాజమౌళి, గుర్రం మురళి, ఎండి. నయిం, లోకిని అంజి, మొలుగూరి సమ్మయ్య, ఆంధ్ర శ్రీరాం, అడిగొప్పుల సంపత్, కటుకొజ్వల శ్రీనివాస్ లకు టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ఎస్ఎస్ఓ లక్ష్మినారాయణకు తొట్ల తిరుపతి ఓదార్పు

రామగిరి, జనవరి20, ప్రభాతవార్త



మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలో సీనియర్ సెక్యూరిటీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఇనుగాల లక్ష్మినారాయణను శుక్రవారం మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ సీనియర్ నాయకులతో కలిసి పరామర్శించి ఓదార్చారు. వివరాల్లోకి వెళ్తితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని సీనియర్ సెక్యూరిటీ అధికారి ఇనుగాల లక్ష్మినారాయణ విధులను నిర్వహిస్తున్నారు. అయితే ఇనుగాల లక్ష్మినారాయణ తల్లి ఇనుగాల మల్లమ్మ (90)ఇటీవలే అనారోగ్యాల కారణాలతో మరణించింది. ఈక్రమంలో ఎస్ఎస్ఓ ఇనుగాల లక్ష్మినారాయణ ఇంటికి వెళ్ళి పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం అమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళుర్పించారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట జిల్లా సీనియర్ నాయకులు వనం రామ్‌చంద్రర్ రావు, ఎంపిటీసీ కొప్పుల గణపతి, రత్నాపూర్ మాజీ సర్పంచ్ బోగే లింగయ్య, రామగుండం రీజియన్ ఐఎన్‌టీయూసీ సీనియర్ నాయకులు పివి గౌడ్, డి.మంగయ్య, ఆర్జీ3 ఏరియా నాయకులు కోట రవీందర్ రెడ్డి, ఊయ్యాల కుమార్ గౌడ్, శరవన్, తదితరులున్నారు.

## మెపా మల్యాల మండల అధ్యక్షునిగా గణేష్ నియామకం

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం ముదిరాజ్ ఎంప్లాయిస్ ప్రొఫెషనల్ అఫీషియల్స్ (మెపా) అధ్యక్షునిగా కీసర గణేష్ ఎన్నికైనట్లు సంఘ నాయకులు తెలిపారు. ఉపాధ్యక్షులుగా కొంక మల్లేశం, పంబల్ల నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా మెడబోయిన వెంకటేశం, సంయుక్త కార్యదర్శిగా బొజ్జ శేఖర్, చీకట్ల రవీందర్, గంగాధర మహేష్, కోశాధికారిగా దండు ఆకాష్ తో పాటు కార్యవర్గ సభ్యులుగా శేఖర్, గౌతం రాజు, రాజశేఖర్, సలహాదారులుగా దండు అశోక్, కొంక నర్సయ్య, నీలం రాము ఎన్నికైనట్లు జిల్లా ఉపాధ్యక్షులు బొజ్జ నర్సయ్య తెలిపారు.

## మైనార్టీ గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



కరీంనగర్ జిల్లాలోని తిమ్మా పూర్ మండలం లోని తెలంగాణ మైనార్టీ గురుకుల కళాశాల/ పాఠశాల, మానకొండూరు (బాలుర)లో 2023 - 24 విద్య సంవత్సరానికి 5,6,7,8 వ తరగతి, ఇంటర్మీడియట్ సీఈసీ, హెచ్ఈసీ గ్రూపులో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మాడిశెట్టి సంపత్ తెలిపారు. అర్హత, ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈనెల 15 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు నేరుగా తిమ్మాపూర్‌లోని రవాణా శాఖ కార్యాలయం దగ్గర ఉన్న మైనార్టీ గురుకుల పాఠశాలలో సంప్రదించాలని సూచించారు. 5వ తరగతిలో మైనార్టీ విద్యార్థులకు 60 సీట్లు, బిసి 10, ఎస్‌సి 5, ఎస్‌టి 3, ఓసి 2 మొత్తం కలిపి 80 సీట్లు ఉన్నాయని వివరించారు. అలాగే ఇంటర్మీడియట్ గ్రూపులో మైనార్టీ విద్యార్థులకు 30 సీట్లు బిసి 5, ఎస్‌సి 2, ఎస్‌టి 2, ఓసి 1 మొత్తం కలిపి 40 సీట్లు ఉన్నాయని తెలిపారు. 6,7,8వ తరగతులలో కేవలం ముస్లిం మైనార్టీలు బ్యాక్‌లాగ్ సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు, తల్లిదండ్రులు ఆదాయం రూ. 1,50,000 , పట్టణ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రుల ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉండాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 7995057932, 8639344647 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## అద్దె బస్సు డ్రైవర్లకు వేతన సవరణ చేపట్టాలి

**- రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాపల్లి తిరుపతి**

ముత్తారం, ప్రభాతవార్త.



ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్లకు వేతన సవరణ చేపట్టాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాపల్లి తిరుపతి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గతంలో జరిగిన వేతన ఒప్పందం జనవరి 5, 2023 నాటికి ముగిసిందని తెలిపారు. అప్పటి నుంచి అద్దె బస్సు డ్రైవర్లకు కొత్త వేతన సవరణ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. నిత్యవసర ధరలలో పెరుగుల కారణంగా కుటుంబాన్ని పోషించుకోలేని పరిస్థితుల్లో అద్దె బస్సు డ్రైవర్లు ఉన్నారని, ఈ నేపథ్యంలో ఈ నెల 19 నుంచి అద్దె బస్సు డ్రైవర్లు సమ్మెలోకి దిగారని తెలిపారు. మంథని ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ల సమ్మెకు పెద్దపల్లి జిల్లా రైతు సంఘం తరుపున సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ, ఈ సమ్మెకు తమ సహాయ, సహకారాలు అంటాయని పేర్కొన్నారు. వెంటనే అద్దె బస్సు డ్రైవర్లకు వేతనాలు పెంచాలని, ఆర్టీసీ డ్రైవర్ల మాదిరిగానే పిఎఫ్ సౌకర్యం, వైద్య సౌకర్యం, బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని, సంవత్సరానికి ఒక నెల జీతం బోనస్‌గా, మూడు జతల యూనిఫారంలు సంవత్సరానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్లు ఉన్నారు.

# వరిలో మొగి పురుగు, వేరుకుళ్ళు పై రైతులకు అవగాహన

**-- రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేయాలి**
**-- జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి**

*ఓదెల, ప్రభాత వార్త:*

రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి తెలిపారు. శుక్రవారం ఓదెల మండలం గుండ్లపల్లి రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వరిలో మొగిపురుగు, వేరు కుళ్ళు పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి హాజరై మాట్లాడుతూ.... ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వరిలో కాండం తొలిచే పురుగు, మింగి పురుగు ఉధృలు ఎక్కువగా ఉండటాన్ని గమనించడం జరిగిందని, కావున ఈ మొగి పురుగు ఉధృలపై రైతులు అప్రమత్తంగా ఉండాలని, తగు నివారణ చర్యలు పాటించాలని



తెలిపారు. మొగి పురుగు నివారణకు రైతులు కోరాంట్రానిలిప్రోల్ 60 మి.లి, క్ష మారడానికి లేదా 4 కిలోల క్లోరాంట్ర నిలిప్రోల్ 0.44 గులికలను వాడాలి లేదా గ్రా. కార్బాప్ హై జోక్లోరైడ్ 50 ఎస్పి ముందును లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. అలాగే వేరుకుళ్ల అనేది సల్ఫేట్ చర్యల వలన వస్తుందని, కావున రైతులు పొలాన్ని ఆరబెడుతూ వేర్లను కదిలించితే ఆ ఆక్సిజన్ అందించడం ద్వారా తగ్గించవచ్చునని అన్నారు. అలాగే ప్రామాజనజోల్ అందించాలన్నారు. రైతులు ఆయిల్ ఫాం సాగు విస్తీర్ణం ఎక్కువగా పెంచాలని రైతులకు అవగాహన కల్పించారు. అంతర్జాతీయంగా ఆయిల్ ఫామ్ ఉత్పత్తికి చాలా డిమాండ్ ఉన్నందున తెలంగాణ ప్రభుత్వం ముందు చూపుగా రైతులకు సబ్సిడీ కింద మొక్కలను అందిస్తుందని రైతులను లాభాల్లోకి తీసుకువెళ్తుందని అన్నారు. ఉంటుంద న్నారు. పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ గౌతు కళ్యాణ్ కుమార్, ఎండి. శుద్దాంత్, సర్పంచ్ పులుగు తిరుపతి రెడ్డి, మండల వ్యవసాయ అధికారి నాగర్జున, ఎంపిటిసి ఆరెల్లి సరోజన మొండయ్య, రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ పిట్టల రవి కుమార్, రైతులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండండి

**ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి**

*చిగురుమామిడి, ప్రభాతవార్త*

చిగురుమామిడి మండలంలోని వివిధ గ్రామాల రైతులు ఈ యాసంగి సీజన్‌లో వేసిన వరినాటుపై కాండం తొలిచే మొగి పురుగుతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా వ్యవసాయ అధికారులు తక్షణమే స్పందించాలని మండల వ్యవసాయ అధికారులను ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి కోరుతున్నారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ కాండం తొలిచే పురుగుతో జరిగే నష్టాన్ని ఎదుర్కోవటానికి, మొగి పురుగుల బెడద నుండి తప్పించుకోవటానికి సలహాలు, సూచనలు ఇస్తూ అవసరమైన చోట తక్షణమే క్షేత్రస్థాయిలో సందర్శించి రైతుల సందేహాలను నివృత్తి చేయాలని ఎంపిపి వ్యవసాయ అధికారులకు ఆదేశించారు. ప్రస్తుత తరుణంలో వ్యవసాయ అధికారులు, సిబ్బంది వారి కార్యాలయాల్లో అందుబాటులో ఉండి రైతులకు సేవల్ని అందించాలని ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి కోరుతున్నారు. తెలిపారు. తమిళనాడు బృందం హుజూరాబాద్, కనుకలగిద్దె, జమ్మికుంట దళితబంధు పథకం కింద నెలకొల్పిన యూనిట్లను పరిశీలించింది. ఈ కార్యక్రమంలో తిరుప్పురం ఎమ్మెల్యే ఎస్ఎస్ బాలాజీ, చెన్నై ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రిచర్డ్ దేవదాసు సాసి, త్రివేంద్రం రాష్ట్ర కో-ఆర్డినేటర్ మురుగప్పన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ వి.ఎ రమేష్ నాథన్, సోషల్ వాచ్‌కుమార్, ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, ఎస్సీ కార్పోరేషన్ ఈడి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు పథకంతో దళితుల ఉద్ధారణ

**- దళిత బంధుతో సామాజిక మార్పులు చోటుచేసుకుంటున్నాయి**
**- విసికె పార్టీ ఎమ్మెల్యే, ఫ్లోర్ లీడర్ సింతనై సెల్వన్**

*హుజూరాబాద్, ప్రభాతవార్త :*

దళితుల ఆర్థిక అభివృద్ధికి అమలు చేస్తున్న దళిత బంధు పథకం బేష్‌గా ఉందని, దళిత బంధు కార్యక్రమంతో సామాజిక దళితు జీవన ప్రమాణాల్లో మార్పులు చోటు చేసుకుంటున్నాయని తమిళనాడు కట్టుమర్నార్‌కోల్ నియోజకవర్గం శాసన సభ్యులు, విసికె పార్టీ ఫ్లోర్ లీడర్ సింతనై సెల్వన్ అన్నారు. శుక్రవారం హుజూరాబాద్ నియోజకవర్గంలో దళిత బంధు, పల్లె ప్రగతి పనులను తమిళనాడు బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా బృంద నాయకుడు సింతనై సెల్వన్ మాట్లాడుతూ... దళితబంధు పథకం వినూత్నమైన పథకమని ఎస్సీ సామాజిక వర్గాన్ని ఆర్థికంగా బలోపేతం చేస్తూ వారిని గొప్ప పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేలా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం జాతీయ స్థాయిలో మొదటిదని తెలిపారు. నిన్నటి వరకు కూలీలుగా ఉన్న వారిని ఒకే సారి యాజమానులు తీర్చిదిద్ది వారు ఆర్థిక సాధికారతను సాధించే దిశగా ఒక్కో పథకాన్ని ప్రవేశపెట్టి పేద దళిత వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ మరో ఎంజిఆర్ అని అభివర్ణించారు. ఎటువంటి పైరవీలు, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా నేరుగా లబ్దిదారుల అకౌంట్‌లోకి దళిత బంధు డబ్బులను జమ చేయడం గొప్ప విశేషమని అన్నారు. లబ్దిదారుని ఎంపిక నుండి యూనిట్ నెలకొల్పే వరకు ప్రతి ఒక్క విషయాన్ని శ్రద్ధతో చేయడాన్ని ప్రశంసించారు. దళిత బంధు పథకం దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని, పర్యటన పూర్తి చేసుకొని వెళ్ళిన వెంటనే తెలంగాణలో ప్రవేశపెడుతున్న పథకాలు సంక్షేమ కార్యక్రమాలను తమిళనాడులో కూడా



ప్రవేశపెట్టేలా ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్‌కు వివరిస్తానని తెలిపారు. తమిళనాడు బృందం హుజూరాబాద్, కనుకలగిద్దె, జమ్మికుంట దళితబంధు పథకం కింద నెలకొల్పిన యూనిట్లను పరిశీలించింది. ఈ కార్యక్రమంలో తిరుప్పురం ఎమ్మెల్యే ఎస్ఎస్ బాలాజీ, చెన్నై ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రిచర్డ్ దేవదాసు సాసి, త్రివేంద్రం రాష్ట్ర కో-ఆర్డినేటర్ మురుగప్పన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ వి.ఎ రమేష్ నాథన్, సోషల్ వాచ్‌కుమార్, ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, ఎస్సీ కార్పోరేషన్ ఈడి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్**

*కరీంనగర్, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ అన్నారు. శుక్రవారం కరీంనగర్ పట్టణంలోని సప్తగిరి కాలనీలో కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. శిబిరంలో పరీక్షలకు వచ్చే వారి వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్, పోలీస్ కమిషనర్ శిబిరంలో కంటి పరీక్షలు చేసుకున్నారు. కంటి పరీక్ష కోసం వచ్చే ప్రజలకు అవసరమైన సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంలో 18 సంవత్సరాల పైబడిన వారందరు కంటి పరీక్షలు నిర్వహించుకొని దృష్టి లోపాలను దూరం చేసుకోవాలని తెలిపారు. శిబిరం వద్ద అందుబాటులో ఉన్న సౌకర్యాలు పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. శిబిరాలకు వచ్చే వారికి మెరుగైన సేవలు అందించాలని, శస్త్ర చికిత్స అవసరమున్న వివరాలను రిజిస్టర్‌లో పొందుపర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషన్ సేవా ఇస్లావత్, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# అభ్యాసన ఫలితాల్లో జిల్లా ముందుండాలి

**- ఉపాధ్యాయులు ఉత్తమ భోదనతో మెరుగైన ఫలితాలు సాధించాలి**
**- అదనపు కలెక్టర్ గరిమా ఆగర్వాల్**

*కరీంనగర్, ప్రభాతవార్త :*

ఉపాధ్యాయులు ఉత్తమ భోదనతో చక్కగా పని చేస్తూ భోధనోపకరణములు తయారు చేస్తూ భోదించడంతో పాటు మెరుగైన ఫలితాలు సాధించాలని అదనపు కలెక్టర్ గరిమా ఆగర్వాల్ అన్నారు. శుక్రవారం కరీంనగర్ పట్టణంలోని సుభాష్‌నగర్ ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్షణ




కింది జిల్లా స్థాయి భోదనోపకరాణాల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఉపాధ్యాయులందరూ చక్కగా పని చేస్తూ భోధనోపకారణాలు తయారు చేస్తూ భోదించడం అభినందనీయమైన ప్రయత్నంతో పాటు రాష్ట్రంలో అభ్యాసన ఫలితాల్లో కరీంనగర్ జిల్లా ముందుండ దాలని అన్నారు. అనంతరం జిల్లా విద్యా శాఖ అధికారి జనార్ధన్‌రావు మాట్లాడుతూ... తయారు చేసిన భోదనోపకరణములకు సంబంధించిన చిన్న వీడియో తీసి పంపితే అది అందరికి అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఉపాధ్యా యులు, పిల్లలు నేర్చుకోవడమే లక్ష్యంగా సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారి కర్ర అశోక్‌రెడ్డి, స్టేట్ రిసోర్స్ గ్రూప్ సభ్యులు గాజుల రవీందర్, మోడల్ అధికారులు సెక్టోరల్ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భద్రయ్య, సైన్స్ అధికారి చాడ జయపాల్‌రెడ్డి, వివిధ మండలాల నుండి వచ్చిన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌ఓసీ చెక్ అందించిన ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

*వలిగొండ ప్రభాతవార్త:*

మండలంలోని టేకులసోమారం గ్రామానికి చెందిన బింగి రాంచంద్రయ్య అనారోగ్యానికి గురియై ఆసుపత్రి పాలుకావడంతో వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరు అయిన రూ.1లక్ష చెక్కును స్థానిక శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి బాధితుని కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ పడమటి మమత నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణ చర్యల్లో పకడ్బంధిగా వ్యవహరించాలి

**- కరీంనగర్ పోలీస్ కమిషనర్ సత్యనారాయణ**

*కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త :*

శాంతి భద్రత పరిరక్షణ చర్యల్లో అన్ని స్థాయిలకు చెందిన పోలీస్ అధికారులు పకడ్బంధిగా వ్యవహరించాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ సత్యనారాయణ కమిషనరేట్‌లోని అధికారులను ఆదేశించారు. ప్రజల రక్షణ, భద్రతలకు ప్రాధాన్యతనిస్తూ రేయింభవళ్ళు అప్రమత్తంగా ఉంటూ అన్ని వర్గాల ప్రజలతో సత్సంబంధాలను కొనసాగించాలని చెప్పారు. సిపి సత్యనారాయణ కరీంనగర్ జిల్లాలోని పోలీసుల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనరేట్‌లోని వివిధ ప్రాంతాల్లో శాంతి భద్రతల పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. పాత నేరస్థుల కదలికలపై నిఘా ఉంచాలని ఆదేశించారు. గతంలో వివిధ రకాల నేరాలకు పాల్పడిన ఈ మధ్య కాలంలో జైలు జీవితం గడిపి వచ్చిన పాత నేరస్తులకు కౌన్సిలింగ్‌లను నిర్వహించడంతో పాటు వారిలో సత్ప్రవర్తన తీసుకువచ్చేందుకు కార్యక్రమాలను కొనసాగించాలని



చెప్పారు. పాత నేరస్తులు సత్ప్రవర్తనతో మెదిలినట్లైతే వారి పేర్లను పోలీస్ రికార్డుల నుండి తొలగించే అంశాలపై పరిశీలిస్తామని చెప్పారు. నేరాల నియంత్రణ చేధన కోసం అన్ని స్థాయిలకు చెందిన పోలీస్ అధికారులు నూతనోత్సాహంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బ్లూకోర్ట్స్, పెట్రో కారు విభాగాలతో నిరంతరం గస్తీని నిర్వహించాలని చెప్పారు. గస్తీ నిర్వాహణ సందర్భంగా నేరాలు జరిగేందుకు అస్కారం ఉన్న అనుమానిత ప్రాంతంలో ఎక్కువ సమయం గస్తీకి సమయం కేటాయించడం ద్వారా నేరాల నియంత్రణలోకి వస్తాయని తెలిపారు.

# ఇంట్లో పత్తి నిల్వలు... అనారోగ్య సమస్యలు

*చిట్యాల రూరల్, జనవరి 20 (ప్రభాతవార్త)*



వానాకాలంలో పత్తి సాగు చేసిన రైతు కుటుంబాల పరిస్థితి దయనీయంగా మారు తుంది. పత్తికి గిట్టుబాటు ధర లేకపోవడంతో ఇంకా ధర పెరుగుతుందనే ఆశతో ఇంట్లోనే నిల్వ చేయడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. మూడు నెలలుగా ఇంట్లోనే పత్తిని ఉంచుతుండడంతో నల్ల పురుగు తయారవుతుంది. చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ దురద, దద్దుర్లు వస్తున్నాయి. మరి కొందరికి కురుపులు ఏర్పడుతున్నాయి. పెయి నిండా మచ్చలు వస్తున్నాయి. పత్తి నుండి వచ్చే దుమ్ము, ధూళిని పీలుస్తూ అనారోగ్యం పాలవుతున్నారు.

**గిట్టుబాటు ధర లేక... విక్రయించక**

పత్తి రైతులు పలుచోట్ల వ్యాపారుల వద్దే విత్తనాలు, రసాయనాలు ఉద్దెరకు తీసుకొచ్చారు. కూలీల కోసం అప్పులు చేశారు. వచ్చిన దిగుబడిని ప్రస్తుతం ఉన్న ధరకు విక్రయిస్తే వ్యాపారుల వద్ద తీసుకున్న అప్పులకు కూడా సరిపోని పరిస్థితి. మంచి ధర కోసం మూడు నెలలుగా ఇళ్లలోనే పత్తిని భద్రపర్చుకోవడంతో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి.

చిట్యాల మండలంలోని పలు గ్రామాల్లో పరిస్థితి మరింత ఎక్కువగా ఉంది. పత్తి నిల్వ ఉన్న ఇంట్లో దాదాపుగా ఇదే పరిస్థితి. ప్రధానంగా దురదతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ వానాకాలంలో 25086 ఎకరాల్లో పత్తిని సాగు చేయగా సుమారు 2.50 లక్షల క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని అంచనా వేశారు. అకాల వర్షాలు, తెగుళ్ల కారణంగా దిగుబడి గణనీయంగా తగ్గింది.

**డాక్టర్ ఎలర్జీ అని చెప్పారు: పొలిమెర గాలయ్య, చిన్నకాపర్తి గ్రామ రైతు**



మా ఇంట్లో ఇద్దరి కుమారుల శరీరంపై దద్దుర్లు, మచ్చలు వచ్చాయి. డాక్టర్ వద్దకు తీసుకెళ్తే ఎలర్జీ అని మందులు, సబ్బు, ఆయింట్మెంట్ ఇచ్చారు. ప్రస్తుతం ట్యాబ్లెట్లు వాడుతున్నాం. ఇంట్లోని పత్తిని భద్రపర్చడం వల్ల ఎలర్జీ వస్తుందని వైద్యులు చెబుతున్నారు.

**నిల్వలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు...**

1) సాధ్యమైనంత వరకు పత్తిని ఇంట్లో నిల్వ చేయకూడదు. ప్రత్యామ్నాయం లేక నిల్వ చేస్తే జాగ్రత్తలు పాటించాలి.

2) పత్తి ఉంచిన గదికి విద్యుత్ సరఫరా జరగకుండా నిలిపివేయాలి.

3) విద్యుత్ తీగలను ఎలుకలు కొరకడంతో విద్యుద్ఘాతానికి దారి తీస్తుంది. విద్యుత్ తీగలు తెగినట్లయితే టేపుగా సరిగా అతికించకుండా వదిలేయడం వంటివి చేస్తుంటారు. వీటిని జాగ్రత్తగా పరిశీలించాలి.

4) బీడీలు, చుట్టలు తాగి ఆర్పకుండా వాటిని గది వద్ద పడేయకూడదు. ఇంట్లో దీపం, అగరవత్తులు వెలిగించి ఆర్పకుండా బయటకు వెళ్తుంటారు. ఎలుకలు పత్తిని తీసుకెళ్లి ఎక్కడైనా పారేయడంతో అగ్ని ప్రమాదానికి ఆస్కారం ఉంటుంది. బయటకు వెళితే ఆర్పేయాలి.

5) ఎక్కువ రోజులు పత్తి నిల్వ చేయడంతో లోపల తేమ ఏర్పడుతుంది. దీనికి గాలి, వేడి తగిలి ఒకో్కసారి అగ్ని పుడుతుంది. ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలి.

6) ఇంట్లో చిన్న పిల్లలు పత్తి నిల్వ చేసినా కుప్పల వైపు వెళ్లకుండా చూసుకోవాలి.

## మై హోంకు ఇంటర్నేషనల్ అవార్డు

*మేళ్ళచెరువు జనవరి 20 (ప్రభాతవార్త)*




స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ లిమిటెడ్ మహాసిమెంట్ వారికి శుక్రవారం గ్రీన్ టెక్ ఫౌండేషన్ ఢిల్లీ వారి ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన జాతీయ స్థాయి సదస్సులో హెల్త్ అండ్ సేఫ్టీ(ఆరోగ్య, భద్రతలు) విభాగంలో మేళ్లచెరువు మై హోం ఇండస్ట్రీయస్‌కు ఇంటర్నేషనల్ అవార్డును జాతీయ స్థాయి అధికారులు ఏవిపి పంకజ్‌కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా పరిశ్రమలో జరిగిన అభినందన సభలో ప్లాంట్ హెడ్ శ్రీనివాస రావు మాట్లాడుతూ జాతీయ స్థాయి ఇంటర్నేషనల్ అవార్డు రావటంలో పరి శ్రమ అధికారుల, ఉద్యోగుల, కార్మికుల శ్రద్ధ, క్రమశిక్షణ,కృషి చాలా ఉందని అన్నారు. అన్ని విభాగాల అధికారులకు, ఉద్యోగులకు, కార్మికులకు పేరుపేరునా శుభాకాంక్షలు,కృత జ్ఞతలు, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. ఈ అభినందన సభలో అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నరేష్ కుటుంబానికి కలెక్టర్ రూ.50వేల ఆర్థిక సాయం

*మాడ్గులపల్లి, జనవరి 20 (ప్రభాతవార్త)*



మండలంలోని కన్నెకల గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన గ్రామపంచాయతీ వర్కర్ గంటెకంపు నరేష్ కుటుంబానికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక నిధుల నుంచి మంజూరైన రూ.50వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నిడమనూర్ ఎంపీపీ బొల్లం జయమ్మ, డిసిసిబి డైరెక్టర్ విరిగినేని అంజయ్య, ఎంపిడిఓ దండ జితేందర్‌రెడ్డి, సర్పంచ్ కటేపల్లి సరితవెంకన్న, బిఆర్ఎస్ సీనియర్ నాయ కులు పగిల్ల సైదులు, పోకల రాజు, యాదగిరిరెడ్డి, గంగాధర్, ఖాసీం, దిలీప్‌కుమార్, శ్రీను, తవిటి సైదులు , కన్నెబోయిన నాగరాజు, డాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి దామోదర్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

*హుజూర్‌నగర్ జనవరి 20 (ప్రభాతవార్త)*

మాజీ మంత్రి, తెలంగాణ కాంగ్రెస్ కమిటీ సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి వారి మోకాళ్ల ఆపరేషన్ జరగగా విశ్రాంతి తీసుకుంటుండగా శు క్రవారం రాష్ట్ర ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి ఈడ్పుగంటి సుబ్బారావు తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు.



# మురుగు కాలువలు లేక అవస్థలు

*చిట్యాల రూరల్, జనవరి 20 (ప్రభాతవార్త)*

కాలువల్లో ప్రవహించాల్సిన మురుగు నీరు వీధుల్లోని రోడ్ల వెంట ప్రవహిస్తూ చెరువులను తలపిస్తున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయినా చర్యలు చేపట్టాల్సిన పంచాయితీ పాలకవర్గం సమస్యను పరిష్క రించడంలో అశ్రద్ధ వహిస్తున్నారు. మండలంలోని వెలిమినేడు గ్రామంలోని పంచాయితీ పాలకవర్గం, పారిశుధ్య సిబ్బంది నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. గ్రామంలోని పలు వార్డులలో మురుగు నీరు వీధుల్లో ప్రవహిస్తూ దుర్వాసన వెదజల్లుతుంది. గతంలో డ్రైనేజీల ద్వారా వచ్చిన మురుగు నీరు రైతుల పంట పొలాల్లోకి వెళ్లేవి. అయితే రైతులు మురుగు నీరు పంట పొలాల్లోకి రావడంతో పంట దెబ్బతింటుందని అడ్డుగా మట్టి పోసి ఆపేశారు. దీంతో ఎటూ పోలేక ఆ నీరు వీధుల్లో నిల్వ ఉంటున్నాయి. ఈ డ్రైనేజి నీరు వీధుల్లో ప్రవహిస్తూ కాలనీవాసులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తుంది. మల్లన్నస్వామి గుడి ఆవరణలో మురుగు నీరు వచ్చి చేరడంతో కాలనీ ప్రజలు, గుడికి వెళ్లే భక్తులు తీ వ్ర ఇబ్బందులు



పడుతున్నారు. గ్రామంలోని బొడ్రాయి వద్ద, ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఈ మురుగు నీరు వీధులలో ప్రవహిస్తున్నందున విపరీతమైన దుర్వాసనతో పాటు విషపూరితమైన దుర్వాసనతో పాటు విషపూరితమైన దోమలు ప్రబలి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విషపూరి వ్యాధులను కలిగిస్తున్నాయి. ఈ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని గత రెండేళ్ల క్రితం వార్డు ప్రజలు సంబంధిత పాలకవర్గానికి లిఖితపూర్వకంగా లేఖ ఇవ్వగా రెండు నెలల్లో సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అయినప్పటికీ ఏళ్లు గడుస్తున్నా సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. అదే విధంగా గ్రామ వీధుల్లోని చెత్తను సేకరించి డంపింగ్ యార్డు వద్దకు చేర వేయకుండా బీసీ కాలనీలోని పాఠశాల వెనుక స్మశానవాటిక ఆవరణలో చెత్త పోసి తగుల బెడుతున్నారు. దీంతో చెత్త వేసినప్పుడు దుర్గంధం వెదజల్లు తుందని, దోమలు నిల్వ అవుతున్నాయని, చెత్తను కాల్చి వేయడంతో పొగతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామన్నారు. ఇకనైనా ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకుని పాలకవర్గం వెంటనే స్పందించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని ఎంపీటీసీల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు దేశబోయిన స్వరూపా నర్సింహ, ఎస్ఎఫ్ఐ నాయకులు గోలి సాయికిరణ్, కూరాకుల బాలు, ఆరూరి పవన్, వంది నరేష్, ఆది పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

## సహకార సంఘాలు బలోపేతమే కేసిఆర్ లక్ష్యం : ఎమ్మెల్యే కూసుకుంట్ల

*చౌటుప్పల్, జనవరి 20 (ప్రభాతవార్త)*

సహకార సంఘాలను మరింత బలోపేతం చేయడం కోసం సిఎం కేసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం నిరంతరం పాటుపడుతుందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. రూ.ఎమ్మెల్యే సిడిపి నిధులు రూ.10 లోలతో ఎస్.లింగోటం గ్రామంలో ఉన్న చౌటుప్పల్ వ్యవసాయ సహకార సంఘం పాత భవనం ప్రహరిగోడ నిర్మాణ పనులను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కిందన్నారు. ప్రతి రైతు బిఆర్ఎస్ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని మరింత ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు. సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి



మాట్లాడుతూ ఖరీఫ్-2023 సీజన్ నాటికి ఈ ప్రాంత రైతులకు లింగోటం కేంద్రంగా ఎరువులు, విత్తనాలను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు ఆకుల సునిత శ్రీకాంత్, మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, సంఘం డైరెక్టర్లు పబ్బతి వెంకటేశం, దొడ్డి శ్రీశైలం, ఉప సర్పంచు గంగాపురం గంగాధర్, మార్కెట్ వైస్ చైర్మన్ కప్పల శ్రీనివాస్, గుండు మల్లయ్యగౌడ్, ఢిల్లీ మాధవరెడ్డి, నిరంజన్‌గౌడ్, రాంరెడ్డి, యాదయ్య, శంకరయ్య, అనిల్, లింగస్వామి, రమేష్, ఆనంద్ సిఐఏ రమేష్ తదితరులున్నారు.